తెలంగాణ జాతీయ దినపత్రిక

# ప్రజా మంటలు

సంపుటి : 4
సంచిక : 33
పేజీలు - 8
వెల - రూ 5 : 00
prajamantalu.com

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శనివారం 24, జూన్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## కొత్త పెన్షన్ కోసం దరఖాస్తులు



2లో..

## టీచింగ్ ఆసుపత్రుల్లో 1827 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీ

### పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్,జూన్23 : నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం మరో శుభవార్త వినిపించింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని టీచింగ్ ఆసుపత్రుల్లో 1827 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు అనుమతులు మంజూరు చేస్తూ శుక్రవారం ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ మెడికల్ హెల్త్ అండ్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ డైరెక్ట్ రిక్రూట్మెంట్ పద్ధతిన భర్తీ చేయనున్నది. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే సీఎం కేసీఆర్ లక్ష్యాన్ని వేగంగా చేరుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 26కు చేరిందన్నారు. వచ్చే ఏడాదిలో మరో 8 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దీంతో పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు చేరువ అవుతుండటంతో పాటు, తెలంగాణ బిడ్డలకు వైద్య విద్య చేరువ అవుతున్నదన్నారు. మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన వైద్యులను, నర్సులను, ఇతర సిబ్బందిని భర్తీ చేస్తున్నదన్నారు. ఇప్పటికే 1061 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీ పక్రియ పూర్తి చేసి, వారిని టీచింగ్ ఆసుపత్రుల్లో నియమించుకోగా, ప్రస్తుతం 1827 మంది స్టాఫ్ నర్సులను భర్తీ చేసుకోబోతున్నామన్నారు. దీంతో ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందుతాయన్నారు. 1827 మందికి ఉద్యోగ అవకాశం కలుగుతుందన్నారు మంత్రి హరీశ్‌రావు.

## నా ఆరాటం..పోరాటం తెలంగాణ కోసమే

### కాంగ్రెస్‌లో విలీనం వార్తలను ఖండించిన షర్మిల



హైదరాబాద్,జూన్23 : కాంగ్రెస్‌లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీన మంటూ వస్తున్న వార్తలను ఆ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఖండించారు. ఇదంతా అసత్య ప్రచామంటూ ట్వీట్ చేశారు. వైఎస్ షర్మిల రెడ్డి తన చివరి శ్వాస వరకు తెలంగాణ బిడ్డగా..తెలంగాణ కొరకు పోరాడుతూనే ఉంటది.. ఊహాజనిత కథలు కల్పిస్తూ, నాకు, తెలంగాణ ప్రజల మధ్య అగాధాన్ని సృష్టించే విఫలయత్నాలు జరుగుతున్నాయి.. పనిలేని, పసలేని దార్శనికులకు నేను చెప్పేది ఒకటే.. నా రాజకీయ భవిత మీద పెట్టే దృష్టిని, సమయాన్ని కేసీఅర్ పాలనపై పెట్టండి.. అన్నివిధాలుగా కేసీఆర్ సర్కారు పాలనలో.. సర్వనాశనమైపోతున్న తెలంగాణ భవితమీద పెట్టండి.. కేసీఆర్ కుటుంబం అవినీతిని ఎండగట్టండి.. నా భవిష్యత్తు తెలంగాణతోనే.. నా ఆరాటం, నా పోరాటం తెలంగాణ కోసమే.. జై తెలంగాణ అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

# విపక్షాల కలయిక కాదు..

# ప్రజలు ఏకం కావాలి



- దేశానికి కాంగ్రెస్, బిజెపి చేసిందేమీ లేదు
- పాట్నా విపక్షాల మీటింగ్‌పై కెటిఆర్ స్పందన
- అందకే ఈ రెండు పార్టీలకు దూరంగా ఉంటున్నాం
- కంటోన్మెంట్ భూములు బదలాయించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు వినతి

న్యూఢిల్లీ,జూన్23 : బీహార్ రాజధాని పాట్నాలో ఇవాళ పలు విపక్ష పార్టీ నేతలు సమావేశం అయ్యాయి. ఈ అంశంపై తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ స్పందించారు. రాజకీయ పార్టీలు ఒక్కటి కావడం ముఖ్యం కాదు అని, దేశంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా.. ప్రజలంతా ఏకం కావడం ముఖ్యమని కేటీఆర్ అన్నారు. దేశంలో ప్రస్తుతం ఉన్న సమస్యలకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలే కారణమని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీల వల్లే దేశంలో సమస్యలు ఉత్పన్నమైనట్లు చెప్పారు. ఒకవేళ విపక్ష పార్టీలన్నీ రాజకీయంగా బీజేపీ వైపో లేక కాంగ్రెస్ వైపో మళ్లితే అప్పుడు దేశానికి ఎటువంటి ప్రయోజనం ఉండదని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ దేశానికి తీరాని నష్టం చేశాయని, అందుకే ఆ రెండు పార్టీలకు దూరంగా ఉన్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్య భారత దేశంలో అత్యంత బలహీనమైన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని అన్నారు. హైదరాబాద్ కేంద్రగా తాము జాతీయ రాజకీయాలు చేస్తామని.. ఢిల్లీ ప్రభుత్వ అధికారులను కేంద్రం చేతుల్లో పెట్టుకునే ఆర్డినెన్సును మేము వ్యతిరేకిస్తామని, ఉభయ సభల్లో దీనికి వ్యతిరేకంగా ఓటు వేస్తామమని స్పష్టం చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు పండుగా జరిగాయని, అమరవీరులకు అసలైన నివాళి అర్పించామని మంత్రి కేటీఆర్ చెప్పారు. ఉత్సవాల్లో పాల్గొన్న వాళ్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి చేయూతనివ్వాలని కేంద్రాన్ని కోరామన్నారు. హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని, వ్యాక్సిన్ ఉత్పత్తికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని, రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు కేంద్రం చేయూతనివ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ను కేటీఆర్ బృందం కలిసింది. కంటోన్మెంట్‌లో స్కైవేల నిర్మాణంపై వినతిపత్రం అందజేసింది. రక్షణశాఖ భూముల గురించి కేంద్రానికి ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశామని మంత్రి కేటీఆర్ తెలిపారు. రక్షణశాఖ ఇచ్చిన స్థలాలకు... సమానమైన భూమిని మరోచోట ఇస్తామని చెప్పామని, 9 ఏళ్లుగా కేంద్రాన్ని కోరుతూనే ఉన్నామన్నారు. ఇప్పటికీ కేంద్రం ఒప్పుకోవడం లేదని చెప్పారు. మెట్రో విస్తరణకు కూడా ప్రతిపాదనలు ఇచ్చామని, ఎంఎంటీఎస్ విస్తరణకు రాష్ట్ర వాటా నిధులు కూడా కేటాయించామని తెలిపారు. లఖ్‌నవూ, అహ్మదాబాద్‌లో కంటోన్మెంట్ భూములు మెట్రోకు ఇచ్చారని, ప్రజారవాణా కోసమే అడుగుతున్న పనులకు కేంద్రం సహకరించాలన్నారు. మెట్రో ఫేజ్-1 ప్రాజెక్టులో కేంద్ర వాటా నిధులు ఇంకా ఇవ్వలేదని, కొత్తగా 31 కి.మీ మేర మెట్రోను విస్తరించాలని భావిస్తున్నామని కేటీఆర్ అన్నారు. స్కైవాక్స్, ఎలివేటెడ్ కారిడార్లు, రోడ్ల విస్తరణ తదితర మిగతా 2లో..

# కాంగ్రెస్ పేదల పక్షాన నిలబడింది

- కర్నాటక ఫలితాలే ఇందుకు నిదర్శనం
- వచ్చే ఎన్నికల్లో బిజెపిని మట్టి కరిపిస్తాం
- తెలంగాణలోనూ అధికారం మాదే
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ కీలక వ్యాఖ్యలు
- ముగగిసిని విపక్ష పార్టీల భేటీ..తదుపరి సిమ్లాలో సమావేశం



పట్నా,జూన్23 : కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఎలాంటి ఘోర పరాభవం ఎదురైందో మీరు చూశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ పేర్కొన్నారు. తాము పేదల పక్షాన నిలిచినందునే విజయం వరించిందని అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలోని బీజేపీని దీటుగా నిలువరించేందుకు బిహార్ సీఎం నితీష్ కుమార్ చొరవతో శుక్రవారం జరుగుతున్న విపక్ష భేటీకి ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సామాన్యుడి వెన్నంట నిలిస్తే బీజేపీ మాత్రం కేవలం ఇద్దరు ముగ్గురు అత్యంత సంపన్నులు, బడా పారిశ్రామికవేత్తలకే మేలు చేస్తోందని మండిపడ్డారు. త్వరలో ఎన్నికలు జరగనున్న మధ్యప్రదేశ్, రాజస్దాన్, చత్తీస్‌ఘఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని, బీజేపీ తమ దరిదాపుల్లోకి రాదని రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు.రానున్న లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్షాలన్నీ సమైక్యంగా బిజెపిని ఓడించనున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పాట్నాలో జరుగుతున్న ప్రతిపక్షాల ఐక్య సమావేశంలో రాహుల్ ప్రసంగిస్తూ భారత్‌ను ముక్కలు చేసి, విద్వేషాన్ని, హింసను వ్యాప్తి చేసి దేశాన్ని పాలించాలని బిజెపి ప్రయత్నిస్తోందని, దేశంలో సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోందని అన్నారు. ఒక పక్క కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో సిద్ధాంతంతో ముందుకు మిగతా 2లో..

## రామగుండం ఎన్టీపిసికి గోల్డెన్ పికాక్ అవార్డు

కరీంనగర్,జూన్23 : ఎనర్జీ ఎఫిషియెన్సీ విభాగంలో 2023కుగాను ఎన్టీపీసీ రామగుండానికి గోల్డెన్ పికాక్ అవార్డు లభించింది. ఈ మేరకు గురువారం బెంగుళూరులో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్(ఐవోడీ) నుంచి ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సునీల్‌కుమార్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. స్థానిక ఎన్టీపీసీలో దేశంలోనే అతి పెద్ద 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటును నిర్మించడం, యాదాద్రి తరహా ఫారెస్ట్ ఏర్పాటుతో గ్రీన్ ఎనర్జీ, సీవోటూ ఉద్గారాల తగ్గింపులో ఎన్టీపీసీ ప్రతిభకు గానూ ఐఓడీ ఈ పురస్కారాన్ని అందజేసింది. రామగుండం ఎన్టీపీసీ గత నాలుగేళ్లలో మూడోసారి ఈ అవార్డును అందుకుంది. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ఆపరేషన్ ఏజీఎం అశుతోష్ కుమార్, సీనియర్ మేనేజర్ మునగ వంశీకృష్ణ పాల్గొన్నారు.

## ఈటెల, రాజగోపాల్‌లకు అధిష్టానం పిలుపు

### కాంగ్రెస్‌లో చేరుతారన్న వార్తలపై బిజెపి అలర్ట

హైదరాబాద్,జూన్23 : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. తెలంగాణ బిజెపిపై పార్టీ అగ్రనేతలు దృష్టి పెట్టారు. పార్టీలోని తాజా పరిణామాలపై కేంద్ర మంత్రి అమిత్ షా, జెపి నడ్డా ఆరా తీశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలో చేరిన ఈటల రాజేందర్, రాజగోపాల్ రెడ్డిని ఢిల్లీకి రావాలని పార్టీ అధిష్టానం ఆదేశించింది. ఈటల, రాజగోపాల్ రెడ్డితో పాటు పలువురు సీనియర్లు ఇటీవల పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. దీంతో బిజెపి అగ్రనేతలు రంగంలోకి దిగారు. అసంతృప్తి నేతలను బుజ్జగించే పనిలో పడ్డారు. బిజెపి ముఖ్యనేతలు నేడు లేదా రేపు ఢిల్లీ పయనం కానున్నారు. అయితే, రానున్న ఎన్నికలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే ఫోకస్ చేసింది. కాంగ్రెస్ నుంచి బయటకు వెళ్లిపోయిన నేతలను పార్టీలోకి చేరాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బిఆర్ఎస్, బిజెపికి చెందిన పలువురు నేతలు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి రేవంత్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు.

## ఒడిషా రైలు ప్రమాదంపై రైల్వేశాఖ చర్యలు

### పలువురు అధికారులపై బదిలీ వేటు

భువనేశ్వర్,జూన్23 : భారతదేశ రైల్వే చరిత్రలో అత్యంత ఘోరప్రమాదాల్లో ఒడిశాలోని బహనాగ ప్రమాదం ఒకటి. ఈ నెల 2న బహనాగ బజార్ రైల్వేస్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో 292 మంది మరణించగా, 1,100 మందికిపైగా గాయపడ్డారు. అయితే ఈ ప్రమాద ఘటనపై కుట్ర కోణంలో సీబీఐ విచారణ నిర్వహిస్తున్న సంగతి విధితమే. కాగా, ప్రమాదం జరిగిన మూడు వారాల తర్వాత అధికారులపై రైల్వే బోర్డు చర్యలకు ఉపక్రమించింది. సౌత్ ఈస్టర్ రైల్వేస్ కు చెందిన ఐదుగురు ఉన్నతాధికారులపై వేటు వేసింది. సిగ్నలింగ్, ఆపరేషన్స్, సేఫ్టీ విభాగాలను చూసే ఈ అధికారులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేసింది .వారిలో ఖరగ్‌పూర్ డివిజనల్ రైల్వే మేనేజర్ శుజాత్ హాష్మీ, ఎస్ఈఆర్ జోన్ ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ పీఎం సిక్దర్, ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ చందన్ అధికారి, ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ డీబీ కేసర్, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఎండీ ఓవైసీపై అధికారులు చర్యలు తీసుకున్నారు. అయితే ఇది సాధారణ బదిలీల్లో భాగమేనని అధికారులు వెల్లడించారు.


## అవినీతిపై రేవంత్ మాట్లాడడమా

### అమరుల గురించి మాట్లాడితే ఆత్మలు ఘోషిస్తాయి

### రేవంత్ విమర్శల మండిపడ్డ మంత్రి వేముల

హైదరాబాద్,జూన్23 : అమర జ్యోతి నిర్మాణంలో అవినీతి జరిగిందని మాట్లాడిన తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డివి మతిలేని మరుగుజ్జు మాటలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ భారత స్వాతంత్ర అమరులకు ఒక స్మారకాన్ని ఢిల్లీలో ఎందుకు కట్టలేదని, కెసిఆర్, కెటిఆర్‌ను వ్యక్తిగతంగా తిడితే వార్తల్లో ఉంటానన్న ఆరాటం రేవంత్‌దని ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. బ్లాక్ మెయిలర్ రేవంత్‌తో నీతులు చెప్పించు కోవాల్సిన ఖర్మ తమకు పట్టలేదన్నారు. రేవంత్‌కు అమరవీరుల

## ప్రజానాడి




## ఇంటింటికి 24 గంటల కరెంటు, త్రాగునీరు



మిగతా 2లో..

# ప్రభుత్వ ఉద్యోగులకు డబుల్ ధమాకా

- వరాల జల్లు కురిపించిన సిఎం కెసిఆర్
- ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇచ్చే అలవెన్స్‌లు భారీగా పెంపు
- ఉద్యోగుల టిఎ 30శాతం పెంపు
- ట్రావెల్ అలవున్స్ 30శాతం పెంపు
- ఇంటి అడ్వాన్స్ 20 నుంచి 30 లక్షలకు పెంపు
- కారు అడ్వాన్స్ 6నుంచి 9 లక్షలకు పెంపు

హైదరాబాద్,జూన్22(ప్రజామంటలు) :తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు మరో శుభవార్త చెప్పింది. ఊహించని విధంగా పలు రకాల వరాలు కురిపిపించింది. సిఎం కెసిఆర్ ఆదేశాలతో ఆర్థికశాఖ ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇచ్చే అలవెన్స్‌ను పెంచుతూ విభాగాల వారీగా ఉత్తర్వులు జారీ చేసింది. జీవోలో పేర్కొన్న దాని ప్రకారం, ఉద్యోగులకు ట్రావెలింగ్ అండ్ కన్వీనియన్స్ అలవెన్స్ 30 శాతం పెంచింది. బదిలీపై వెళ్లే ఉద్యోగులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ 30 శాతం పెంచింది. సెలవురోజుల్లో పనిచేసే లిఫ్ట్ ఆపరేటర్లు, డ్రైవర్లకు అదనంగా రూ. 150 చెల్లించాలని నిర్ణయించింది. షెడ్యూల్ ఏరియాలో పనిచేసే ఉద్యోగులకు స్పెషల్ కాంపన్సెటరీ అలవెన్స్ 30 శాతం పెంచింది. దివ్యాంగ ఉద్యోగులకు ఇచ్చే కన్వీయన్స్ అలవెన్స్ రూ. 2000 నుంచి రూ. 3000 పెంచింది. ఇళ్లు నిర్మించుకునే వారికి ఇచ్చే అడ్వాన్స్ పరిమితిని రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షలకు పెంచింది. కారు కొనుగోలు చేసే వారికి ఇచ్చే అడ్వాన్స్ పరిమితిని రూ. 6లక్షల నుంచి 9 లక్షలకు పెంచింది. మోటార్ సైకిల్ కొనుగోలు చేసే వారికి ఇచ్చే అడ్వాన్స్ 80 వేల నుంచి రూ. లక్షకు పెంచింది. ఉద్యోగుల పిల్లల పెళిళ్ళకు సంబంధించి, కుమార్తె పెళ్లికి ఇచ్చే అడ్వాన్స్ రూ. లక్ష నుంచి రూ. 4 లక్షలు, కుమారుడి పెళ్లికి ఇచ్చే అడ్వాన్స్ రూ. 75 వేల నుంచి రూ. 3 లక్షలకు పెంచింది. స్టేట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్స్ ఉద్యోగులకు ఇచ్చే ఇన్సెంటివ్ 30శాతం పెంచింది.



# కాంగ్రెస్ పేదల పక్షాన నిలబడింది

(మొదటిపేజీ తరువాయి)



సాగుతుంటే బిజెపి, ఆర్ఎస్ఎస్ వంటి శక్తులు భారత్ థోడో సిద్ధాంతాన్ని పాటిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ద్వేషాన్ని ద్వేషంతో ఎదుర్కోలేమని, కేవలం ప్రేమతోనే ఓడించగలమని ఆయన అన్నారు. దేశాన్ని ఏకం చేసి ప్రేమను పంచడానికి కాంగ్రెస్ కృషిచేస్తోందని ఆయన అన్నారు. కాంగ్రెస్ డిఎన్ఎ బీహార్‌లో ఉన్న కారణంగానే తాము పాట్న సమావేశానికి వచ్చామని రాహుల్ అన్నారు. ప్రతిపక్ష పార్టీలన్నీ ఇక్కడకు వచ్చాయని, 2024 లోక్‌సభ కెన్నికల్లో ప్రతిపక్షాలన్నీ కలసి బిజెపిని ఓడిస్తాయని ఆయన ప్రకటించారు. కర్నాటకలో బిజెపి నాయకులు ఉపన్యాసాలు ఇస్తూ రాష్ట్రమంతా తిరిగారని, కాని ఫలితం ఎలా ఉందో అందరూ చూశారని రాహుల్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సమైక్యంగా నిలబడిన మరుక్షణం కర్నాటకలో బిజెపి అదృశ్యమైపోయిందని ఆయన చెప్పారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో కూడా బిజెపి కనుమరుగైపోతుందని ఈ వేదిక నుంచి తాను ప్రకటిస్తున్నానని రాహుల్ తెలిపారు. ఈ నాలుగు రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఇక రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని మట్టికరిపించేందుకు అవసరమైన వ్యూహాలను రూపొందించేందుకు బిహార్ సీఎం నితీష్ కుమార్ నివాసంలో విపక్ష నేతల సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, శివసేన నేతలు (యూబీటీ) ఆదిత్య ఠాక్రే, సంజయ్ రౌత్ సహా పలువురు విపక్ష నేతలు హాజరయ్యారు. విపక్షాల సమావేశంలో కాంగ్రెస్, టీఎంసీ, ఆప్, ఎన్సీపీ, శివసేన, డీఎంకే, జేఎంఎం, ఎస్పీ, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, సీపీఐ, సీపీఎం, జేడీయూ, ఆర్జేడీ నేతలు పాల్గొంటున్నారు. అయితే ఈ సమావేశానికి బిఆర్ఎస్‌కు ఆహ్వానించక పోవడం విశేషం. ఇకపోతే వచ్చే లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నిటినీ సమైక్యం చేసేందుకు చేపట్టిన చర్యలలో భాగంగా శుక్రవారం ఉదయం పాట్నాలో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఐక్యతా సమావేశంసాయంత్రానికి ముగిసింది. తదుపరి సమావేశం సిమ్లాలో నిర్వహించాలని నేటి సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తోంది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ అధ్యక్షతన నేటి సమావేశం జరిగింది.

# విపక్షాల కలయిక కాదు..
# ప్రజలు ఏకం కావాలి

(మొదటిపేజీ తరువాయి)



అభివృద్ధి ప్రాజెక్టుల కోసం హైదరాబాద్‌లోని రక్షణ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని ఆయన రక్షణ మంత్రిని కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సివిల్ ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించడంపై త్వరితంగా నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కెటిఆర్ దాదాపు ఏడాది తర్వాత దేశ రాజధానికి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తన రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో కెటిఆర్ కేంద్ర మంత్రులు అమిత్ షా, జ్యోతిరాదిత్య సింధియా, హర్దీప్ సింగ్ పురీలను కలుసుకుని తెలంగాణలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించనున్నారు. ఢిల్లీలో మీడియాతో కెటిఆర్ మాట్లాడుతూ తెలంగాణను ఆదుకోవాలని తాను గతంలో కేంద్రానికి పలుసార్లు విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రగతికి మద్దతు కోసం గత తొమ్మిదేళ్లలో 15 నుంచి 20 సార్లు కేంద్ర రక్షణ మంత్రులను కలిశానని, స్కై కారిడార్ల నిర్మాణం కోసం ప్రధాని నరేంద్ర మోడీకి కూడా విజ్ఞప్తి చేశానని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్ నుంచే దేశంలో 44 శా3తం ఉద్యోగాల సృష్టి జరుగుతోందని కెటిఆర్ వివరించారు. వ్యాక్సిన్ ఉత్పత్తిలో ప్రపంచ హబ్‌గా హైదరాబాద్ మారిందని, ఫార్మా, ఐటి, బయోటెక్, ఏరోస్పేస్ రంగాలలో వేగంగా అభివృద్ధి చెంతుతోందని ఆయన చెప్పారు. శనివారం కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీతో సమావేశమై శంషాబాద్ విమానాశ్రయాన్ని కలిపే మెట్రో ప్రాజెక్టు రెండవ దశ గురించి చర్చించనున్నట్లు కెటిఆర్ తెలిపారు.

## కొత్త పెన్షన్ కోసం దరఖాస్తులు
### కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

నిర్మల్,జూన్ 23 : బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి 10 ఏళ్లు కావస్తున్నది. అన్ని వర్గాలకు పెన్షన్లను ఇస్తున్నారు. దీంతో అందిరలో ఆశలు కలుగుతున్నాయి. అలాగే ఇచ్చే పెన్షన్లు భారీగా పెంచింది. ఇప్పుడు ఇంటి కోసం మూడు లక్షలు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో తామూ అర్హులైన వారమేనంటూ పలువురు మండల కార్యాలయాల చుట్టూ దరఖాస్తులు చేతబట్టుకొని తిరుగుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ రెండోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే 58 సంవత్సరాలు నిండిన ప్రతీ వ్యక్తికి నెలకు రూ. 2016 వృద్ధాప్య పింఛన్ ఇస్తామని ప్రకటించింది. అలాగే నవంబరు 2018 వరకు పీఎఫ్ కలిగి ఉన్న బీడీ కార్మికులతో పాటు ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులం దరికీ నెలకు రూ. 2016 పింఛన్ ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచార సభల్లో ప్రకటించారు. బీడీ కార్మికుల్లో అధికశాతం నిరక్షరాస్య లుండడంతో ఆధార్‌కార్డులో పుట్టిన తేదీ నమోదై లేకపోవడం, అలాగే పీఎఫ్ ఖాతాలో ఒక పేరు, ఆధార్‌కార్డుల్లో మరొక పేరు ఉండడంతో పింఛన్ల కోసం దరఖాస్తు చేసే సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ఆధార్ కార్డుల్లో మార్పుల కోసం బీడీ కార్మికులు నానా అవస్థలు పడుతున్నారు. మార్పుల కోసం మీసేవ కేంద్రాలకు నేరుగా వెళ్తే నిర్వహకులు ధ్రువీకరణ పత్రాల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వాపోతున్నారు. దీంతో దళారులను ఆశ్రయించి వేలాది రూపాయలు ముట్టజెప్పుతున్నారు. ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో సిబ్బంది ఆశావహుల నుంచి దరఖాస్తులు తీసుకుని పక్కన పెడుతున్నారు.

## తెలంగాణ సమగ్రాభివృద్ధి కెసిఆర్ లక్ష్యం: గండ్ర

భూపాలపల్లి,జూన్ 23 : గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రాన్ని సమస్యలు లేని తెలంగాణగా మార్చడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. పలు గ్రామాల్లో ఆయన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ తన సొంత అనుభవంతో, ప్రజల సమస్యలపై అవగాహనతో ఒక్కో సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టి తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. టేకుమట్లకు చలివాగు, మానేరు వాగులు ఉండటం ఈ ప్రాంత ప్రజలు, రైతుల అదృష్టమని, వాటిపై చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రణాళికలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇవి పూర్తి అయితే టేకుమట్ల రైతులు రెండు పంటలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. టేకుమట్లలోని చలివాగు, మానేరు వాగులను నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలించకుండా ఆ వాగుల పరివాహక ప్రాంతాల గ్రామస్తులు, రైతులు నియంత్రించాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఒడిషా రైలు ప్రమాదంపై రైల్వేశాఖ చర్యలు
### పలువురు అధికారులపై బదిలీ వేటు

భువనేశ్వర్,జూన్23 :భారతదేశ రైల్వే చరిత్రలో అత్యంత ఘోరప్రమాదాల్లో ఒడిశాలోని బహనాగ ప్రమాదం ఒకటి. ఈ నెల 2న బహనాగ బజార్ రైల్వేస్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో 292 మంది మరణించగా, 1,100 మందికిపైగా గాయపడ్డారు. అయితే ఈ ప్రమాద ఘటనపై కుట్ర కోణంలో సీబీఐ విచారణ నిర్వహిస్తున్న సంగతి విధితమే. కాగా, ప్రమాదం జరిగిన మూడు వారాల తర్వాత అధికారులపై రైల్వే బోర్డు చర్యలకు ఉపక్రమించింది. సౌత్ ఈస్టర్ రైల్వేస్ కు చెందిన ఐదుగురు ఉన్నతాధికారులపై వేటు వేసింది. సిగ్నలింగ్, ఆపరేషన్స్, సేఫ్టీ విభాగాలను చూసే ఈ అధికారులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేసింది. వారిలో ఖరగ్‌పూర్ డివిజనల్ రైల్వే మేనేజర్ శుజాత్ హాష్మీ, ఎస్ఈఆర్ జోన్ ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ పీఎం సిక్దర్, ప్రిన్సిపల్ చీఫ్ సేఫ్టీ ఆఫీసర్ చందన్ అధికారి, ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ డీబీ కేసర్, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఎండీ ఓవైసీపై అధికారులు చర్యలు తీసుకున్నారు. అయితే ఇది సాధారణ బదిలీల్లో భాగమేనని అధికారులు వెల్లడించారు.

## అవినీతిపై రేవంత్ మాట్లాడడమా

(మొదటిపేజీ తరువాయి)

గురించి మాట్లాడితే వారి ఆత్మలు ఘోషిస్తాయని, అమరుల త్యాగాల గురించి తనకే తెలుసని మంత్రి వేముల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ నోరు అదుపులో పెట్టుకోవాలని మంత్రి వేముల హెచ్చరించారు. ఒకసారి రేవంత్ రెడ్డి 6 అంతస్థుల అమర జ్యోతి సందర్శించి అక్కడ ఏర్పాట్లు చూస్తే ఆ నిర్మాణం గొప్పతనం అర్థమవుతుందని మంత్రి వేముల సూచించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాల గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదని మంత్రి తేల్చి చెప్పారు. అసలు అమరుల బలిదానాలు జరిగిందే కాంగ్రెస్ పార్టీ చేసిన జాప్యం, గందరగోళ ప్రకటనల వల్ల అని వేముల విమర్శించారు. చంపిందే సోనియా గాంధీ అని 2004లో టిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకొని, మాట ఇచ్చి కామన్ మినిమం ప్రోగ్రాం(సిఎంపి)లో పెట్టి మాట తప్పారని ఆయన ఆరోపించారు. 2009 డిసెంబర్ 9వ తేదీన ఆ ప్రకటనను వెనక్కు తీసుకున్నారని, అందుకే బలిదానాలు అయ్యాయని మంత్రి గుర్తు చేశారు.

# మండలాల్లో సమస్యల వెక్కిరింత

## నిధుల కొరతతో ముందుకు పడని అడుగు

ఖమ్మం,జూన్ 23 : ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం కొత్తగా మండలాలను ఏర్పాటు చేసినా అక్కడి వసతులపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టలేదు. ఫలితంగా మండలాల్లో ఇప్పటికీ అనేక సమస్యలు వెంటాడుతేనే ఉన్నాయి. ప్రధానంగా భవనాలు, సిబ్బంది కొరత వేధిస్తుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు తప్పటంలేదు. ఇక నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన అన్నపురెడ్డిపల్లి మండలంలో అనేక సమస్యలు ఉన్నాయి. అనేక ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే సాగుతున్నాయి. ఫలితంగా అటు ప్రజలు, ఇటు అధికారులు కూడా ఇబ్బందులు పడకతప్పటం లేదు. మండల పరిషత్తులకు ఏటా వివిధ గ్రాంటుల కింద నిధులు ఇస్తే ఎటువంటి అభివృద్ధి పనులు అయినా చేయటానికి అవకాశం ఉంటుంది. నిధులు లేకపోతే పనులు ఎలా చేయగలమని ప్రజాప్రతినిధులు అంటున్నారు. మండల ప్రజాపరిషత్తులకు నూతన పాలకవర్గాలు ఏర్పడి మూడు నెలలు గడిచినా నిధులు, విధులు లేక ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మారుతున్నారు. ఎన్నికల వేళ సమస్యలు పరిష్కరిస్తామని హామీలు గుప్పించి గెలిచిన తరువాత హామీల నెరవేర్చలేని దుస్థితిలో మండల పరిషత్తు అధ్యక్షులు, ఎంపీటీసీలు ఉన్నారు. సమావేశాలకు వెళ్లటం, చెప్పింది వినటం, తిరిగి రావటం తప్ప ఏపని చేయలేక ఆవేదన



చెందుతున్నారు. ప్రజలు సమస్యలు చెపుతుంటే విని నిస్సాహాయస్థితిలో ఉండటం తప్ప ఏపని చేయలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. నియోజకవర్గం పూర్తిగా గిరిజన ప్రాంతం. ఇక్కడ పూర్తిస్థాయిలో నిధులు వస్తేనే అంతంతగా అభివృద్ధి జరుగుతుంది. కానీ గత కొంతకాలంగా ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులను విడుదల చేయటం లేదు. పంచాయతీలకు నిధులు వస్తున్నా పెరిగిన జనాభాకు, పుట్టుకొస్తున్న సమస్యల పరిష్కారానికే నిధులు సరిపోని పరిస్థితి. గతంలో పంచాయతీలతో పాటు మండల పరిషత్తులకు వివిధ రూపాల్లో వచ్చిన నిధులతో పల్లెల్లో ఎంతోకొంత అభివృద్ధి పనులు చేపట్టేవారు. కానీ గత కొంతకాలంగా నిధులే ఇవ్వకపోవటంతో మండల పరిషత్తు నుంచి ఎటువంటి అభివృద్ధి పనిని చేపట్టలేకపోతున్నారు. దీంతో పల్లెల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయి. పంచాయతీల ద్వారా వచ్చే నిధులతో తాగునీటి, అంతర్గత రహదారులపై అపుడపుడూ మట్టి పరచటం, పారిశుద్ధ్యం వంటి పనులు మినహా ఎటువంటి ఇతర పనులు చేయలేని పరిస్థితి ఉంది. మండలస్థాయిలో పరిపాలనకు ప్రధాన కేంద్రం మండల పరిషత్తులే.. అయితే మండల పరిషత్తులకు సాధారణ నిధులు మినహా అభివృద్ధి పనులకు సుమారు దశాబ్దం నుంచి ఎటువంటి నిధులు అందటం లేదు. దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాలు ఆర్థిక ఇబ్బందులతోనే కాలం గడుస్తోంది. దమ్మపేట రెవెన్యూలో కొద్దిగా రిజిష్ట్రేషన్ ఫీజులో వచ్చే వాటా సహితం గత సంవత్సరం నుంచి పెండిగులో వుంది. సాధారణ నిధులు సహితం విడుదలవకపోవడంతో కరంటు బకాయి వుంది.

# ఇంటింటికి 24 గంటల కరెంటు, త్రాగునీరు

- దేశంలో ఆకలి దారిద్యాలు లేని తెలంగాణ
- బిఆర్ఎస్‌లో చేరిన నేతలతో మంత్రి జగదీశ్ రెడ్డి

సూర్యాపేట,జూన్23 : దేశంలో ఆకలి దారిద్యాలు లేని రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. దేశంలో ఇంటింటికి 24 గంటల కరెంటు త్రాగునీరు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికీ చాలా గ్రామాల్లో కరెంటు లైన్‌లు కూడా లేవన్నారు. సూర్యాపేట పట్టణంలోని 7వ వార్డు ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లో బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షుడు కొండేటి ఏడుకొండలు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి, దేశానికి శ్రీరామరక్ష అన్నారు. దేశవ్యాప్తంగా 30 శాతం మంది ప్రజలు ఒక్క పూట భోజనం మాత్రమే తింటూ మిగతాపూట పస్తులు ఉంటే, తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆకలి దారిద్యాలను లేకుండా చేసిందన్నారు. దేశంలో నేటికీ రెండు పూటలా తిండి తింటున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. దేశవ్యాప్తంగా అత్యధికంగా 45 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో సైతం 40 వేల మందికి పెన్షన్‌లు అందజేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్, మినీ ట్యాంక్ బండ్లు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు మీరు వేసిన ఓటు ద్వారానే వచ్చాయన్నారు. 2014 ముందు మూసీ ప్రాజెక్టు గేట్లు శిథిలావస్థకు చేరి నీరు వృథాగా పోతున్నా పట్టించుకున్న వారే లేరన్నారు. తాను గెలిచిన మరుక్షణమే ముఖ్యమంత్రి దృష్టికి మూసీ ప్రాజెక్టు దుస్థితిని తీసుకొచ్చి గేట్లను ఆధునీకరించామన్నారు. తద్వారా 30 వేల ఎకరాల్లోరూ. వెయ్యి కోట్ల విలువ చేసే పంటలు పండిం చారని తెలిపారు. సూర్యాపేట సుందరీకరణలో ఇంకా చేయవలసింది చాలా ఉందన్న మంత్రి, దేశంలో నెంబర్ వన్ పట్టణంగా సూర్యాపేటను తీర్చిదిద్దే యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జగదీశ్ రెడ్డి పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఏడుకొండలు, మహిళా మోర్చా నాయకులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పాల్వాయి వెం కన్న, శైలజ, పాపారావు, అశోక్, లక్ష్మయ్య, చారి, నిర్మ ల, శ్రీరాములు, సైదా, మరో 200 మంది బిజెపి కార్య కర్తలు, మహిళా మోర్చా నాయకులు ఉన్నారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, కౌన్సిలర్లు భరత్ మహాజన్ భత్తుల జానీ, రాపర్తి శ్రీనివాస్, జానీ భాయ్, కడారి సతీష్ యాదవ్, గంగ లింగారెడ్డి పాల్గొన్నారు.



## కోటి ఆశలు



నల్లబడిన మేఘం
ఆకాశాన కానవచ్చింది
గాలి నిలబడి తోడై నిలువగా
వర్షించిన మేఘంతో
నేలతల్లి తడిచింది...
రైతు కంట ఆనందం నిలిచింది
రేపో మాపో పుడమి తల్లి
కడుపులో వున్న విత్తనం
పచ్చని పిండమై ఆకుతొడుగుతుంది...
నెర్రెలు బారిన
వ్యవసాయ క్షేత్రం
పచ్చని వనం కాబోతోంది...
అతగాడి తోడుగా నడిచే ఆమె
నగల తాకట్టుపై తెచ్చిన
విత్తనాల సేద్యం తో
స్వేదం చిమ్మిన శరీరానికి
పయ్యేదతో స్వాంతన చేకూరుస్తుంది.
ఈసారైనా పంట దిగుబడి
పెరిగి ఎలాంటి ఆందోళనలు
లేకుండా కొనుగోలు జరగాలని
కోటి ఆశలతో కోరుకుంటుంది...

రచన:
**చెరుకు మహేశ్వర శర్మ**
రాయికల్, జగిత్యాల
8106288921

# ముంబైలో ఎకరం అమ్మితే తెలంగాణలో వంద కొనొచ్చు

- పవన్‌ను నడిపిస్తున్నది చంద్రబాబు మాత్రమే
- ముద్రగడను మేం నడిపించాల్సిన అసవరం లేదు
- ఆయన నిజాయితీ కలిగినరాజకీయ వేత్త
- పవన్ వ్యాఖ్యలకు సజ్జల కౌంటర్

అమరావతి,జూన్23(ఆర్ఎన్ఎ): తెలంగాణ సిఎం భూమల ధరల వ్యాఖ్యలపై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అక్కడికి వెళితే పవర్ కట్స్ ఎలా ఉన్నాయో తెలుస్తుందని అన్నారు. ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో వంద ఎకరాలు వస్తాయంటే, మరి బొంబాయిలో భూమి అమ్మినా తెలంగాణలో కూడా వంద ఎకరాలు వస్తాయని సజ్జల సెటైర్లు వేశారు. ఇలాంటి వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన పని లేదన్నారు. ముద్రగడను మేం నడిపించడం కాదు..పవన్ కళ్యాణ్‌ను చంద్రాబాబు నడిపిస్తున్నారని మండిపడ్డారు. ఏదో జరిగిపోతోందనుకొని టీడీపీ ప్రచారాలు చేసుకుంటోందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జలరామకృష్ణా రెడ్డి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమం జరుగుతోందని ఇది టీడీపీ గుర్తించాలని సూచించారు. అర్హులకు పథకాలను చేరవేసే విషయంలో మేలు చేయడమే సురక్ష అని అన్నారు. పవన్ కల్యాణ్ గురించి మాట్లాడుతూ.. ఆయన మాటలు సినిమా డైలాగ్స్ ను తలపిస్తున్నాయని అన్నారు. చంద్రబాబును సీఎం చెయ్యాలనేది పవన్ కల్యాణ్ స్లోగన్ అన్నారు. ఆ స్టేట్మెంట్ పవన్ ముందే చెప్పాడని, అసలు విషయం అక్కడే అర్థం అవుతోందని అన్నారు. ఒక స్కీం ప్రకారం రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవనే ప్రచారం చేస్తున్నారని అన్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ప్రతి చోట ఒక పోలీస్‌ను పెట్టలేం కదా అని అన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో శిక్షలు త్వరగా పడుతున్నాయని అన్నారు. అప్పటితో పోలిస్తే ఇప్పుడు క్రైం తక్కువగా ఉందని అన్నారు. ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడానికి ఎలాంటి సమస్యలు లేవని, ఏదో ఒకటి క్రియేట్ చేస్తున్నారని అన్నారు.ముద్రగడ పార్టీలకు అతీతంగా పని చేస్తారని.. ముద్రగడ ఒక పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో చేస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి ఘాటుగా స్పందించారు. పవన్ పొలిటీషియన్ కాదు,పెయిడ్ ఆర్టిస్ట్ అన్నారు. పవన్ చదివేది చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ అన్నారు. చంద్రబాబుకు ప్రజా సమస్యలు పట్టవని, చంద్రబాబు గతం లో ఇచ్చిన ఏ హామీనీ నెరవేర్చలేదని సజ్జల గుర్తుచేశారు. ఇప్పుడు చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోని చూసి జనం నవ్వుకుంటున్నారన్నారు. కులాలమధ్య చిచ్చు పెట్టడమే చంద్రబాబు లక్ష్యం ..దీనిని ప్రజలు హర్షించరని సజ్జల విమర్శించారు. పవన్ చేస్తున్న యాత్రద్వారా ముద్రగడను విమర్శించడం భావ్యం కాదన్నారు. ముద్రగడ అనుభవ మున్న నేత,నిజాయితీపరుడు,కాపుల కోసం పోరాటాలు చేసిన వ్యక్తి అని అందరికీ తెలుసన్నారు. ఆయన కులాన్ని ఏనాడూ వాడుకోలేదన్నారు. పవన్ లా కులా న్ని ఎక్కడో తాకట్టు పెట్టలేదన్నారు. పవన్ కళ్యాణ్ ను నడిపిస్తోంది చంద్రబాబేనని సజ్జల ఆరోపించారు. అంతమాత్రానికి ముద్రగడ పద్మనాభాన్ని వెనుకనుండి వైఎస్ఆర్ సీపీ నడిపిస్తుందనుకుంటే ఎలా ? అని సజ్జల ప్రశ్నించారు. ముద్రగడ పవన్ పై చేస్తున్న లేఖల దాడితో ఆయన వెనుక వైసీపీ ఉందన్న వాదన వినిపిస్తున్న నేపథ్యంలో సజ్జల వాటిని తిప్పికొట్టారు.

## మా అచ్యుతాపురంలో ఓ ఎకరం కొని చూడు
### తెలంగాణ సిఎం కెసిఆర్‌కు మంత్రి అమర్‌నాథ్ సవాల్

అనకాపల్లి,జూన్23 : ఆంధ్రప్రదేశ్‌లో భూముల ధరలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ మంత్రులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో కంటే ఏపీలోనే భూముల ధరలు ఎక్కువని చెప్పుకొచ్చారు. తాజాగా ఈ విషయంపై మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టారు. ఏపీలో కంటే తెలంగాణలో భూముల రేట్లు ఎక్కువగా ఉన్నాయని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎక్కడో చెప్పిన మాటలను కేసీఆర్ కాపీ కొట్టి అవే మాటలను అనడం సిగ్గుచేటని విమర్శించారు. అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం వచ్చి ల్యాండ్ రేట్లు తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఇక్కడ ఎకరా రేట్‌కు తెలంగాణలో 150ఎకరాలు కొనొచ్చు అని.. ఈ విషయం తెలంగాణ ముఖ్యమంత్రి తెలుసుకోవాలి అంటూ హితవుపలికారు. శుక్రవారం యలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం మండలంలో గడపగడపకు వైసీపీ విజయోత్సవ సభలో మంత్రి అమర్‌నాథ్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఎకరం అమ్మితే ఆ డబ్బుతో పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో వందెకరాలు కొనొచ్చని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రాష్ట్రం ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందనేది దీని ద్వారానే తెలుస్తోందన్నారు. ఇటీవల తెలంగాణ అభివృద్ధి చెందుతోందంటూ.. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. తెలంగాణలో ఎకరం భూమి అమ్మితే ఆంధ్రాలో యాభై ఎకరాలు కొనవచ్చునని ఇటీవల చంద్రబాబు అన్నారని గుర్తు చేశారు. చంద్రబాబు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడకూడదని కోరుకున్నారని, ఇప్పుడు ఆయనే తెలంగాణ అభివృద్ధి చెందుతోందని, ఏపీ వెనుకబడుతోందని అంటున్నారని.. ఆయన ఈ వ్యాఖ్యలు వాస్తవమేనని పేర్కొన్నారు.

# ప్రజల అండదండల కోసం సిపిఐ పార్టీ



ఎల్కతుర్తి జూన్ 23 (ప్రజామంటలు): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎల్కతుర్తి జిల్లా సమితి సభ్యుల సమావేశం కామ్రేడ్ మర్రి శ్రీనివాస్ అధ్యక్షతన ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎక్స్ ఎమ్మెల్యే సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి హాజరయ్యారువారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ఎర్రజెండా నే అండ అని హుస్నాబాద్ నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహన ఎవరికి ఉందో ప్రజలు గ్రహించాలని ఈరోజు ఎలక్షన్ల సమయం రాంగనే రకరకాల పార్టీలు కొత్త బిచ్చగాడిలా రోజుకో వేషం వేసి ప్రజల్ని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాయని కానీ ఎలక్షన్ లు ఉన్న లేకున్నా నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాత్రమేనని వారు అన్నారు. అదేవిధంగా కేంద్రంలో బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చాక దేశాన్ని పూర్తిగా విచ్ఛిన్నం చేసి ప్రజా సంస్థలను ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, ఎయిర్ ఇండియా, ఇలా రకరకాల సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అంటగట్టి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేవలం అదని సంరక్షణ కోసమే బిజెపి పాటుపడుతున్నదని స్పష్టంగా అర్థమవుతుందని దానితోపాటు దేశంలో మెజారిటీగా ఉన్న హిందువులను పక్కదారి పట్టించి హిందూ ప్రజలకు హిందూ దేవుళ్లకు బిజెపికి పేటెంట్ రైట్స్ ఉన్నట్టు భావోద్వేగాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నదని దేశంలో మేధావులు అర్థంచేసుకోవలని గత ప్రభుత్వంలో 450 ఉన్న గ్యాస్ సిలిండర్ ని బిజెపి వచ్చిన తర్వాత 1250 కి పెంచి నిత్యవసర వస్తువుల ధరలను ఆకాశానికి అంటించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల నడ్డి విరుస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా ఓడించాలని బిజెపి మూఢవిశ్వాసాలు చేతగాని పాలన, ప్రజావ్యతిరేక విధానాల వల్ల అభివృద్ధి చెందాల్సిన దేశం తిరోగమనం వైపు వెళుతుందని దేశ అభివృద్ధికి ఆటంకంగా మారేది బిజెపి ప్రభుత్వమని దీన్ని ప్రజలు గమనించి తగిన బుద్ధి చెప్పాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదరీ శ్రీ నివాస జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్కాతుర్తి మండల కార్యదర్శి ఊట్కూరు రాములు జిల్లా కార్యవర్గ సభ్యులు కార్య లక్ష్మణ్ , జిల్లా సమితి సభ్యులు కామెర వెంకటరమణ, మంచాల రమాదేవి, కొంగల రామచందర్ రెడ్డి, భాషబోయిన సంతోష్ లు పాల్గొన్నారు.

## శృంగేరీ స్వామి కి భక్తజన నీరాజనం

### రామ కిష్టయ్య సంగన భట్ల



ధర్మపురి జూన్ 23 (ప్రజామంటలు): దక్షిణామ్నాయ శృంగేరీ స్థిత శివగంగ పీఠాధీశ్వర శ్రీశ్రీశ్రీ పురుషోత్తమ భారతీ స్వామికి ధర్మపురి క్షేత్రంలో అశేష జనం నీరా జనాలు పలికారు. గురు వారం రాత్రి క్షేత్రానికి అరుదెంచిన స్వామి వారికి నంది విగ్రహ కూడలిలలో పూర్ణకుంభ యుక్త అఖండ స్వాగతం పలికారు. ప్రత్యేక వాహనంలో స్వామి వారు వేంచేయగా, శ్రీ రామ లింగేశ్వర ఆలయం వరకు ఊరేగింపుతో, మంగళ హారతుల, వేద మంత్రోచ్ఛానల మధ్య సాంప్రదాయక స్వాగతం పలికారు. అనంతరం ధర్మపురి దేవస్థాన ఎసి, ఇఓ శ్రీనివాస్, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామయ్య, కార్యదర్శి గిరిధర్, మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దినేశ్, దేవస్థానము పునరుద్ధరణ కమిటీ సభ్యులు, బ్రాహ్మణ సంఘ, నిత్యాన్న సత్ర సంఘ, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు, తదితరులు పీఠాధీశ్వరుడిని స్వాగతించారు. అనంతరం శ్రీ రామ లింగేశ్వర ఆలయ వేదికపై చంద్రమౌళీశ్వర పూజాదికాలను నిర్వహించారు. సీఐ రమణ మూర్తి, ఎస్.ఐ. దత్తాత్రి ప్రత్యక్ష పర్యవేక్షణలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## నోట్ బుక్స్, బట్టలు పంపిణీ



మల్లాపూర్ జున్ 23 (ప్రజామంటలు): మల్లాపూర్ మండలం వెంపల్లి గ్రామంలో ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్, బట్టలు పంపిణీ చేసిన బి.ఆర్.ఎస్. నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, మార్కెట్ కమిటీ చైర్మన్, రైతు సమన్వయ చైర్మన్, గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి



కోరుట్ల టౌన్ జూన్ 23 (ప్రజామంటలు): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకం పేదింటి ఆడపిల్ల పెళ్లి ఖర్చుల భారాన్ని తగ్గించి తల్లిదండ్రులకు ఆసరాగా నిలిచి కుటుంబానికి అండగా ఉండాలని కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం కళ్యాణ లక్ష్మి ఈ పథకంలో భాగంగా కోరుట్ల పట్టణంలో మంజూరైన 20 లక్షల 2 వేల 320 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలతో పేదింటి ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని వారందరు ఈ ప్రభుత్వమే మళ్ళీ రావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహార్, ఇతర కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ 6వ తరగతికి ఎంపికైన 'గోల్కొండ వీక్షిత'



మల్లాపూర్ జూన్ 23 (ప్రజామంటలు): నవోదయ విద్యాలయంకు ఎంపికైన గోల్కొండ వీక్షిత మొగిలిపేట్ గ్రామం మండలం మల్లాపూర్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గోల్కొండ రామ్మోహన్ హరితల కుమార్తె గోల్కొండ వీక్షిత 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన నవోదయ పరీక్షలో విజయం సాధించి చొప్పదండి నవోదయ విద్యాలయం లో 6వ తరగతికి ఎంపిక కాబడినది. వీక్షిత మెట్ ప ల్లి లో విజ్ డం స్కూల్లో విద్యను అభ్యసిస్తుంది వీక్షిత కు తల్లిదండ్రులు, బంధుమిత్రులు, విజ్ డం స్కూల్ యాజమాన్యం, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపినారు.

## తాళ్ళచెరువు వద్ద 40 ఫీట్ల రోడ్డు అనుమతిని రద్దు చేయాలి



కోరుట్ల టౌన్ జూన్ 23 (ప్రజామంటలు): భారత కమ్యూనిస్టు పార్టీ కోరుట్ల శాఖ తాళ్ళచెరువు ఫుల్ ట్యాంకు లెవెల్ లోపల 40 ఫీట్ల రోడ్డు వేయడానికి పురపాలక సంఘం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే దీనిని వ్యతిరేకస్తూ సిపిఐ కోరుట్ల పట్టణ శాఖ నిరసన మరియు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెన్న విశ్వ నాథం మాట్లాడుతూ.... 40 ఫీట్ల రోడ్డు అనుమతిని రద్దు చేసి రోడ్డు పనులను నిలిపివేయాలని తాళ్లచెరువును కాపాడాలని కోరారు. ఇరిగే షన్ డిపార్ట్మెంట్ వారిని సంప్రదించకుండా 40 ఫీట్ల రోడ్డుకు పాలక వర్గం అధికారులు అనుమతించడం చట్టరీత్యా సరికాదని కోరుట్ల ప్రాణ దారమైన తాళ్ళచెరువు సుమారున 64 ఎకరాలలో విస్తరించి ఉన్నది భూగర్భ జలానికి నిలయంగా ఉన్నఈ చెరువు వద్ద 40 ఫీట్ల రోడ్డును వేయడానికి అనుమతి ఇస్తే మత్తడి లేకుండా పోతుంది మరియు మత్స కారులకు ఇబ్బందులు ఎదురవుతాయని పాలకవర్గానికి మరియు అధి కారులకు నిరసన ద్వారా తెలియ జేస్తున్నామని అన్నారు. తాళ్ళ చెరువు కు సంబంధించిన శకం భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించి చట్టపరమైన చర్యలు గైకొనాలని చెరువును కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ శాఖ తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ కార్యదర్శి ఎన్.ఎం. రాధా, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు సుతారి రాములు, అందె రామయ్య, రామిల్ల రాంబాబు, సాంబార్ మహేష్, దాసరి మనోహర్, చాంద్ పాషా, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

### సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి



చిగురుమామిడి జూన్ 23 (ప్రజామంటలు): చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన క్రీడాకారుడు శనిగరం అంజనేయులు గత ఏప్రిల్ నెల 7వ తేదీ నా హుస్నాబాద్ లో క్రికెట్ ఆడుతూ అకస్మాత్తుగా చనిపోయాడు విషయం తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులా రెడ్డి ఆంజనేయుని కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాగా హుస్నాబాద్ నియోజకవర్గ సామాజిక సేవకురాలు మంజుల రెడ్డి సహృదయంతో బాధిత కుటుంబానికి తన సొంత ఖాతా నుండి రెండు లక్షల రూపాయలు చెక్కును అందించారు. ప్రమాదం జరిగిన సమయంలో తక్షణమే స్పందించి వైద్య సహాయానికి హుస్నాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించి చికిత్స అందించినప్పటికీ శనిగరం ఆంజనేయులు చనిపోయారు తదానంతరం మంజులక్క యువసేన సభ్యులు దహన సంస్కారాలకు 50 వేల రూపాయలు ఇచ్చి దగ్గరుండి ఆ కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డిని బాధిత కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు అభినందించారు. ఇచ్చిన మాట ప్రకారం బాధిత కుటుంబానికి ముందుగా 50,000 రూపాయలు, శుక్రవారం 2 లక్షల రూపాయలు ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నందుకు సుందరగిరి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులా రెడ్డి సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్ ఉప సర్పంచ్ జంగా శ్రీనివాస్ రెడ్డి, మంజులక్క యువసేన మండల అధ్యక్షులు మంద శ్రీనివాస్, కంది తిరుపతిరెడ్డి, దిలీప్, శంకర్, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, పెసర శ్రీనివాస్, కొమురయ్య యువసేన సభ్యులు రవీందర్ రెడ్డి, నరేష్, అవినాష్, సురేష్ గౌడ్, శ్రావణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి నిర్భయ సేవింగ్ ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం



మెట్ పల్లి జూన్ 23 (ప్రజామంటలు): మెట్ పల్లి ఎమ్మార్వో కార్యాలయంలో మెట్ పల్లి బ్రాంచ్ గాయత్రి బ్యాంకు వారి ఆధ్వర్యంలో గాయత్రి బ్యాంకు ఖాతాదారులు అయిన గుండవేని ప్రసాద్ గౌడ్ కొన్ని నెలల క్రితం వెల్లుల్ల బ్రిడ్జి వద్ద ప్రమాదవశత్తు కెనాల్ లో వెహికల్ తో పడి చనిపోవడం జరిగింది. గాయత్రి బ్యాంకు ప్రతి ఖాతాదారులకు గాయత్రి నిర్భయ సేవింగ్ ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉన్నది. కావున అతనికి సంబంధించిన ఇన్సూరెన్స్ లక్ష రూపాయలు నామిని అయిన భార్య సురేఖకు కు ఎమ్మార్వో సత్యనారాయణ చే ఇన్సూరెన్స్ చెక్కును అందించారు. ఎమ్మార్వో మాట్లాడుతూ.... గాయత్రి బ్యాంకు నిర్భయ సేవింగ్ ఇన్సూరెన్స్ ఉండడం ప్రతీ ఖాతాదారులకు ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలకు ఇది వర్తింపచేయడం చాలా మంచి పాలసీ అన్నారు. ఇటువంటి గాయత్రి బ్యాంకు సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని వినియోగించుకోగలరని అన్నారు. ఖాతాదారులకు ఇన్సూరెన్స్ కల్పించిన బ్యాంకు సిబ్బందిని ఎమ్మార్వో అభినందించారు. బ్యాంకు మేనేజర్ కేశ శివకుమార్, అసిస్టెంట్ మేనేజర్ శశిధర్ చారి, కౌన్సిలర్ బంగారు కాళ్ల కిషోర్ తదితరులున్నారు.

## మహా జెన్ సంపర్క్ అభియాన్ పాల్గొన్న నిజామాబాదు ఎం.పీ. అరవింద్



కోరుట్ల టౌన్ జూన్ 23 (ప్రజామంటలు): భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బీజేపీ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సీనియర్ నాయకుల సమావేశం స్థానిక కట్కం సంగయ్య కల్యాణ భవనంలో జరిగింది. ఈ సమావేశనికి హాజరైన ఎంపీ అరవింద్ మాట్లాడుతూ ఒకే చట్టం, ఒకే న్యాయం అనే సూత్రన్ని అనుసరించి కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశంలోని ప్రజలందరికి సమ న్యాయం చేయాలని ధృఢ సంకల్పంతో ముందుకు వెళ్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ధాన్యం తూకంలో 10 కిలోల చొప్పున తరుగు తీస్తూ రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా గెలిచినవారిని 100 శాతం బీఆర్ఎస్ పార్టీ లో లాక్కోవడం ఖాయమని గత 2014, 2018 సంవత్సరాలలో ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లాక్కోవడమే ఇందుకు నిదర్శనం అని అన్నారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం హయాంలో నిజామాబాదు నియోజకవర్గం లో కేంద్ర నిధులతో గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా రూ. 11.50 కోట్లతో కోరుట్ల నియోజకవర్గం లో రోడ్లు వేయించామని. రూ.34 కోట్లతో చెక్ డ్యామ్ ల నిర్మాణం చేశామని ఈ విధంగా జగిత్యాల జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్నామని అలాగే కేంద్ర ప్రభుత్వం సహాయం తో జిల్లా అభివృద్ధి కి ఇంకా కృషి చేస్తామని తెలిపారు. బీజేపీ పార్టీ ప్రజల పార్టీ అని ప్రజా సంక్షేమం కోసం శ్రమించే వారిని పార్టీ గుర్తిస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుస్తాడని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సురభి నవీన్ నాయకులు జె.ఎన్. సునీత, పల్ల గంగారెడ్డి, సాంబారి ప్రభాకర్, మాడవేణి నరేష్, పెండెం గణేష్, రాచమడుగు శ్రీనివాస్ రావు తిరుమల వాసు, రాజ శేఖర్, సుదవేణి మహేష్, పీసరి నర్సయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం

### శ్యామ్ ప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించిన బొజ్జపల్లి



చిల్పూర్ జూన్ 23 (ప్రజామంటలు): మండల నష్కల్ గ్రామం లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగంధర్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఇనుగాల కార్తిక్ రెడ్డి గార్లు తో కలిసి బిజెపి రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ హాజరై ముఖర్జీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడారు. భరతమాతకు మణి కిరీట మైన కాశ్మీర్ భాగాన్ని ఈ దేశం నుండి వేరు చేయాలని పన్నిన కుట్రలను, కుతంత్రాలను అధిగమించి పోరాడిన వీరుడు ముఖర్జీ అన్నారు.

**అఖండ భారత్ కోసం గర్జించిన ధీరుడు...డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ**

నరనరాన దేశభక్తి నింపుకున్న డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఫలితమే నేడు కాశ్మీరం భారత్ లో అంతర్భాగమై, 370 ఆర్టికల్ రద్దు అయింది అని పేర్కొన్నారు. భారతీయ జనసంఘ్ ను స్థాపించి "ఏక్ దేశ్ మే దో నిషాన్... దో ప్రధాన్.. దో విధాన్.. దో శాసన్ నహీ చలేగా నహి చలేగా అని నినదించిన వీరుడని కొనియాడారు. కాశ్మీర్ కోసం ఏమాత్రం వెనుకంజ వేయని ప్రాణ త్యాగానికైనా సై అంటూ పోరాడి న ముఖర్జీ 1953 జూన్ 23న అదృశ్యమయ్యారనీ, జాతి వ్యతిరేక శక్తుల చేతిలో దేశం కోసం బలి అయ్యారు. అనంతరం బూత్ అధ్యక్షులు యావగోని శ్రీను గౌడ్ ఆరోగ్యం బాగా లేదన్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూగులోతు మధు నాయక్, మండల సీనియర్ నాయకులు తాళ్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా నాయకులు గంటే ఉపేందర్ యాదవ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ గుంజ రఘుపతి, సాంబయ్య, యువ మోర్చ నాయకులు రాకేష్ చారీ, మెరుగు సాయి ఉన్నారు.

## ఉపాధ్యాయ దంపతుల ఔదార్యం



జగిత్యాల జూన్ 23 (ప్రజామంటలు): తిప్పన్నపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోని 1 నుండి 5 వ తరగతి విద్యార్థులకు శుక్రవారం పిఆర్టియూ రాష్ట్ర మహిళాకార్యదర్శి అయిత అనిత మోటూరి శ్రీనివాస్ ఉపాధ్యాయ దంపతులు రూ. 10 వేల విలువ గల నోటు బుక్కులను, పెన్నులను అందించారు. జగిత్యాల ఎంఈఓ గాయత్రి మాట్లాడుతూ... పేద విద్యార్థులకు అండగా ఉండటం వీరి సహృదయానికి తార్కాణం అంటూ వారి ఉదార స్వభావాన్ని కొనియాడారు. గ్రామ సర్పంచ్ రౌతుజయ, వైస్ ఎంపిపి ములాసపు లక్ష్మిలు వీరి సేవాభావం స్ఫూర్తిదాయకమని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సరంజామా,సునీల్ రావు,శేఖర్,విద్యార్థులు పాల్గొన్నారు.



స్కెల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని, రైతు బంధు, వడ్ల డబ్బులు పాత బాకీల కింద జమ చేయడం మానుకోవాలని, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ జనగామ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్ కి వినతిపత్రం అందజేశారు.

## ఎమ్మెల్సీ కవిత-అనిల్ పెళ్లిరోజు

### ఎర్రబెల్లి యువసేన ఆధ్వర్యంలో అన్నదానం



జనగామ జూన్ 23 (ప్రజామంటలు): ఎమ్మెల్సీ కవిత అనిల్ పెళ్లి రోజు సందర్భంగా ఎర్రబెల్లి యువసేన ఆధ్వర్యంలో అన్నదానం భారత జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత - అనిల్ పెళ్లిరోజు సందర్భాన్ని పురస్కరించుకొని ఎర్రబెల్లి యువసేన జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజేశ్వరి సేవా సదన్ ఆనాథ వృద్ధాశ్రమంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి యువసేన ప్రతినిధులు సురుగు సుధాకర్ గౌడ్, మాదంశెట్టి రమేష్ చంద్ర మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కల్వకుంట్ల కవితక్క జాగృతి సంస్థను ఏర్పాటు చేసి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనేటట్లు చైతన్యం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో వారి పాత్ర మరువరానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి యువసేన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 6 నుండి గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు

### నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలి




జనగామ జూన్ 23 (ప్రజామంటలు): గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలను జూలై 5వ తేదీ లోపు పరిష్కరించకుంటే జులై 6 నుండి నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని ఉద్యోగ కార్మికులకు గ్రామపంచాయతీ యూనియన్ జనగామ జిల్లా జేఏసీ చైర్మన్ రాపర్తి రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా జేఏసీ సమావేశానికి జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మల్లాచారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా చైర్మన్ రాపర్తి రాజు మాట్లాడుతూ.... తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బందినందర్నీ పర్మినెంట్ చేయాలని, అన్నారు పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికుల వలె కేటగిరీల వారీగా వేతనాలు రూ. 15,600, రూ. 19,500, రూ.22,750 లుగా పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, జూన్ 5వ తేదీన గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఏసి పంచాయతీరాజ్ శాఖ ఎ కమీషనర్ గారికి 17 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీస్ ను అందజేయడం జరిగింది. అని తెలిపారు జెఏసి ఎ ఇచ్చిన డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల ఏ రోజునుండైనా రాష్ట్ర వ్యాప్తంగా నిరోధిక సమ్మె చేపడతామని తెలియజేయడం జరిగింది. రోజులు గడిచినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం జెఏసి డిమాండ్లపై స్పందించలేదని అన్నారు. ప్రధాన సమస్యల పైన ఎటువంటి స్పష్టత రాకపోవడంతో జెఏసి ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం జూలై 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపడతామని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఏసి రాష్ట్ర నాయకత్వం కమీషనర్ కు తెలిపని, ప్రభుత్వం స్పందించీ గ్రామ పంచా యతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జేఏసీ జిల్లా కన్వీనర్లు నారోజు రామచంద్రం, బత్తిని వెంకన్న, బస్వ రామచంద్రం, గుర్రం లాజర్, జేఏసీ జిల్లా మండల నాయకులు గొడిశాల సోమయ్య, మేడే దయాకర్, జి శ్యామ్, శంకర్, కున్సోత్ శాంతమ్మ, ఎల్లయ్య, మూడ్ రాధిక, ఎల్లమ్మ, పరశురాములు పాల్గొన్నారు.

# 140 కోట్ల మంది ప్రజల కోసం నరేంద్రుడి పాలన

- డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే తెలంగాణలో ప్రజాస్వామ్యం బతుకుతుంది
- నిజమైన రైతు సంక్షేమ ప్రభుత్వం
- మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వమే



నర్మెట్ట జూన్ 23 (ప్రజామంటలు): బిజెపి మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నర్మెట్ట మండల కేంద్రంలోని గండిరామారం తో పాటు పలు గ్రామాలలో రెండవ రోజు మహాజాన్ సంపర్క్ యోజన లో భాగంగా 9 సంవత్సరాల నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ఇంటింటా తిరిగి ప్రజలకు వివరించి పాంప్లెన్స్, డోర్ స్టిక్కర్స్, అతికించి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతుగా 9090902024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పియడం జరిగింది. అనంతరం 9 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలన సందర్భంగా గండి రామారరాం గ్రామంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బెజడి బీరప్ప యువకులకు క్రికెట్ కిట్లను అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.... నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారానే దేశంలోని రైతులందరూ అభివృద్ధి చెందుతున్నారు. పేద రైతులకు ప్రతి సంవత్సరం పీఎం కిసాన్ యోజన కింద 6000 రూపాయలు, రైతులకు ప్రతి కారుకు ప్రతి ఎకరాకు దాదాపుగా 18 వేల రూపాయల ఎరువుల సబ్సిడీ కల్పిస్తూ పండించిన పంటకు మద్దతు ధర ప్రతి సంవత్సరం పెంచుకుంటూ తెలంగాణలో పండించిన ప్రతి గింజాను కొంటున్నది కేంద్ర ప్రభుత్వమే. కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన ద్వారా రైతులకు పంట నష్టం జరిగితే ఆదుకుంటుంది కానీ తెలంగాణ రాష్ట్రంలో పసల్ బీమా యోజన అమలు చేయకపోవడం వల్ల రైతులకు రావలసిన నష్టపరిహారం రావట్లేదు. మార్చ్ నెలలో జరిగిన పంట నష్ట పరిహారం కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు చెల్లించలేదు. రైతులకు పెన్షన్ తీసుకునే అవకాశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఓబీసీ మోర్చా విషయాన్ని ప్రజలు గమనించాలి. జీవన్ జ్యోతి యోజన, సుకన్య సమృద్ధి యోజన, సురక్ష బీమా యోజన, లాంటి ఎన్నో సామాజిక భద్రత బీమా పథకాలు తీసుకువచ్చి ప్రజలకు అండగా ఉంది. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ఇప్పటివరకు నాలుగు కోట్ల గృహాలను ఆవాస్ యోజన పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో రెండున్నర లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు వచ్చిన విషయం తెలంగాణ ప్రజలు గమనించాలి. ఈ కార్యక్రమంలో జనగాం నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అఫ్జల్, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు చెవుల రాజు, సీనియర్ నాయకులు సిద్దులు, శంకరయ్య, సుధాకర్, లక్ష్మయ్య, రాములు, మధు, బూత్ కమిటీ సభ్యులు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించిన మండలాధ్యక్షులు



చొప్పదండి జూన్ 23 (ప్రజామంటలు): మండల కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ దవాఖాన) నందు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు చిలక రవీందర్ ఆకస్మికంగా పర్యవేక్షించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి చిలుక రవీందర్ మాట్లాడుతూ.... ఆరోగ్య లక్ష్మి కార్యక్రమంలో భాగంగా చొప్పదండి హెల్త్ సెంటర్ ఎంపిక అయిందని, ఇక్కడకు వచ్చే గర్భిణీ స్త్రీలకు అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేసి, మంచి పోషక ఆహారాన్ని అందించడానికి ఉద్దేశించిన కార్యక్రమం అని తెలిపారు. అనంతరం హెల్త్ సెంటర్లో గర్భిణీలకు చేస్తున్న వివిధ రకాల పరీక్షలు, వారి సమస్యలు, భోజనం పర్యవేక్షించారు. వారికి అందించే నాణ్యమైన భోజనాన్ని మరియు సేవలను చూసి సంతృప్తి చెందారు. రవీందర్ మాట్లాడుతూ.... ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని గర్భిణులు ఉపయోగించుకోవాలని తద్వారా పుట్టే పిల్లలు మరియు గర్భిణులు ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, మెడికల్ ఆఫీసర్ రామ దేవి, సిహెచ్ఓ ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది మరియు పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికయిన భోధనోపకరణాలు



ఇబ్రహీంపట్నం జూన్ 23 (ప్రజామంటలు): తొలిమెట్టు లో భాగంగా తయారు చేసిన ఉత్తమ భోధనోపకరణాలను తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో నిర్వహించిన తెలంగాణ విద్యా దినోత్సవం జగిత్యాల జిల్లా కేంద్రంలో "జిల్లా స్థాయి బోధనోపకరణాల మేళా" లో ప్రదర్శించగా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎంపీయూ పిఎస్ డబ్బాకు చెందిన ఉపాధ్యాయులు మనోజ్ పరిసరాల విజ్ఞానం లో తయారుచేసిన హాబి టేషన్స్ అఫ్ డిఫరెంట్ యానిమల్స్ మరియు ఇంగ్లీష్ సబ్జెక్టులో ఎంపీ పీస్ ఇబ్రహీంపట్నం కు చెందిన ఉపాధ్యాయురాలు సాయిశిల్ప తయారు చేసిన క్లాష్ అఫ్ కార్డ్స్ టిఎల్ఎం లు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక కావడం పట్ల వారిని మండలం విద్యాధికారి ఆనంద్ రావు, మండల తొలిమెట్టు నోడల్ అధికారి గడ్డం శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

## మండల అధ్యక్షులు బట్టు జకరయ్య ఆధ్వర్యంలో 'గడప గడపకు బీజేపీ'



ఇబ్రహీంపట్నం జూన్ 23 (ప్రజామంటలు): నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం 23, 24 బూత్ ల నందు "గడప గడప" కు బీజేపీ నరేంద్ర మోడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, మరియు పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించడం జరిగింది. జిల్లా కార్యవర్గ సభ్యులు తీగల శ్రీధర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సుంచు రానదీర్ ఉపాధ్యక్షులు ఉడుత రాజు, వెంకటేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు పుస్తెమ్ మహేందర్, పసునూరి మారుతీ, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ జన్మను సార్థకం చేసుకోవాలి

## శృంగేరీ శివగంగ పీఠాధీశ్వర శ్రీశ్రీశ్రీ పురుషోత్తమ భారతి స్వామి

### రామ కిష్టయ్య సంగన భట్ల



ధర్మపురి జూన్ 23 (ప్రజామంటలు): మానవ జన్మ లభించడం దుర్లభమని లభించిన జన్మను సార్థకం చేసుకోవాలని శృంగేరి శివగంగ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ పురుషోత్తమ భారతి స్వామి ఉద్ఘాటించారు. శుక్రవారం ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసినా అనంతరం భక్తులకు అనుగ్రహ భాషణం గావించారు. వేదొక్త ధర్మ మార్గ అనుసరణ ద్వారానే జన్మ సార్థకత సాధ్యమన్నారు. పరమాత్మ భింబమైతే మనం ప్రతిబింబాలమన్నారు. పరమాత్మ ఒక్కడే అని మనం ఆయన అంశలమన్నారు. ప్రహ్లాదని అనుగ్రహించడానికి నరసింహ అవతారం, రావణ వధ కై రామావతారం, భూ భార సమస్య కోసం కృష్ణావతారం దాల్చారని వివరించారు. మానవ జన్మలో ఏమి చేయాలో యుక్తాయుక్త విచక్షణ జ్ఞానం తో చేస్తే దుఃఖాలు దరిచేరవన్నారు. పుణ్యం కోరుకుంటూ పాపాలు చేస్తే పుణ్యం ఎలా దరి చేరుతుందని ప్రశ్నించారు. కలియుగంలో భక్తి జ్ఞానం ప్రధానాలని భక్తి పెంచుకోవడం అత్యవసరమని భగవాన్ నామ స్మరణ తప్పక చేయాలని హితోపరికారు. దేవాలయాలు సనాతన ధర్మ రక్షణ అర్థం ఏర్పరచుకున్నవని, సాంప్రదాయ దుస్తులతో భగవంతుని దర్శించి ప్రార్థిస్తే సకల ఇతి బాధలు దూరం కాగల వన్నారు. ధర్మపురి హరిహర అభేద్య క్షేత్రమని, వేదం చెప్పిందే ధర్మమని, ధర్మాన్ని ఆచరింపజేసే పట్టణమే ధర్మపురి అని వివరించారు.

**ధర్మపురి స్వామి సన్నిధిలో శృంగేరి శివగంగ పీఠాధిపతి:**

దక్షిణామ్నాయ శృంగేరి శివగంగ పీఠాధీశ్వర, శ్రీశ్రీశ్రీ పురుషోత్తమ భారతి మహా స్వామి శుక్ర వారం ధర్మపురి దేవస్థానాన్ని సందర్శించారు. ధర్మపురి బ్రాహ్మణ సంఘాధ్యక్షుడు ఇందవరపు రామయ్యశర్మ, సంగనభట్ల మాణిక్య శాస్త్రి గృహాలలో శిష్యులతోప్రత్యేక పీఠ సంబంధ పూజాదులను ముగించుకుని, భక్త జనం తోడురాగా దేవ స్థానం పక్షాన ఏసీ, ఈవో శ్రీనివాస్, దేవస్తానం పునరు ద్ధరణ కమిటీ చైర్మన్ రామయ్య సభ్యులు, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వేద పండితులు, అర్చకులు తోడురాగా మంగళవాద్యాల మధ్య వెళ్ళారు. ఆస్థాన వేదపండితులు రమేశ శర్మ, ముత్యాలశర్మ,వివిధఆలయా ల అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయాల ప్రకా రం శృంగగిరి శివగంగ పీఠాధిపతికి పూర్ణ కుంభ స్వాగతం పలికారు. దేవస్థానం లోని ప్రధానాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటేశ్వర, శ్రీవేణుగో పాల, శ్రీప్రసన్నాంజనేయ, శ్రీరామలింగేశ్వరాలయాలలో జగద్గురువులు తలసీ అర్చన సహిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం పక్షాన ఏసీ, ఈవో శ్రీనివాస్, చైర్మన్ రామయ్య...పీఠాధిపతికి స్వాముల ప్రసాదాలు అందజేసిఆశీస్సులందుకున్నారు. డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ధర్మపురి మున్సిపల్ చైర్మన్ సత్తెమ్మ తదితరులు స్వామి ఆశీస్సులు పొందారు.

**నిత్యాన్న సత్రంలో స్వామికి పూజలు:**

ధర్మపురి క్షేత్రస్థ గోదావరి తీరస్త గాయత్రి నిత్యాన్న బ్రాహ్మణ సత్ర భవనానికి స్వామివారు వేం చేయగా, అధ్యక్షులు మధ్వాచారి రామ కృష్ణ శర్మ, కార్యదర్శి కొరిడే దత్తాత్రేశర్మ, సత్ర సంఘ బాధ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకు న్నారు.ధర్మపురి క్షేత్రాని విచ్చేసిన శృంగేరీ స్వామికి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ధర్మపురిఎస్ఐదత్తాత్రి, పోలీసులు బందోబస్తు నిర్వహి ంచారు. శృంగేరీ శివగంగ పీఠాధిపతి రాక సందర్భంగా క్షేత్రస్థ బ్రాహ్మణ సంఘంలో దేవస్తానం పక్షాన అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ధర్మపురి క్షేత్ర దేవస్థానంలో వెలసిన అపురూప యమ ధర్మరాజుకు జగద్గురు పురుషోత్తమ భారతి స్వామి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. శ్రీరామలింగేశ్వర ఆలయంలో వేదికపై స్వామివారుఆసీన్లు భక్తులు పాదపూజలు భిక్ష నిర్వహించు కున్నారు.

# ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలి : మెపా



వరంగల్ జూన్ 23 (ప్రజామంటలు): ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ కులస్థులను, ముదిరాజ్ కులాన్ని కించపరిచే అశ్లీల కరంగా చేసిన వ్యాఖ్యలకు ముది రాజ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (మెపా) తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ముదిరాజ్ జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని (మెపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. తప్పులను సమాజానికి న్ని చైతన్యవంతం చేయడానికి ప్రయత్నించే వృత్తి అయిన జర్నలిస్ట్ వృత్తి లో విధులు నిర్వహిస్తూ ఓ ప్రైవేట్ ఛానెల్ లో పని చేస్తున్న అజయ్ ముదిరాజ్ ను అక్రమంగా బందించి, పరుష, అశ్లీల పదజాలంతో అతన్నే పాత్రికేయున్ని మాత్రమే కాకుండా మొత్తం ముదిరాజ్ జాతిని తిట్టడం, ముదిరాజ్ లందరిని అవమాన పరిచడమే అన్నారు. గౌరవనీయ ఎమ్మెల్సీ పదవిలో ఉన్న వారు, ఇతరులు ఏదైనా తప్పు చేస్తే వ్యక్తిగతంగా, లీగల్ గా చూసుకోవాలి కానీ, సమాజంలోని ఏ జాతిని తిట్టి, అవమానపరిచే మాటలు ఉపయోగించడం సరైంది కాదనిఅన్నారు. రాష్ట్రం లో అత్యధిక శాతం జనాభా ఉన్న ముదిరాజ్ లను తిడితే యావత్ జాతి చేతులు ముడుచుకొని కూర్చోదని, తగిన సమయంలో బుద్ది చెపుతుందని, భవిష్యత్తు దృష్ట్యా ఇప్పటికైనా ఎమ్మె ల్సీ కౌశిక్ రెడ్డి వెంటనే ముదిరాజ్ జాతి కి క్షమాణపలు చెప్పాలని ( మెపా) ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డా. కొత్తగట్టు శ్రీనివాస్ ము దిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు.

## సైడ్ డ్రైనేజీ పనుల ప్రారంభం



చిల్పూర్ జూన్ 23 (ప్రజామంటలు): మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో 15 లక్షల వ్యయంతో జెడ్పీ నిధుల ద్వారా నూతనంగా నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీ పనులకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, యంపిటిసి ఉమా సమ్మయ్య, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, మాజీ యంపిటిసి తాళ్లపెల్లి సంపత్, పద్మశాలి సంఘం అధ్యక్షులు గజ్జెల దామోదర్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆత్మ బలిదానం దినోత్సవం, నివాళులు



తరిగొప్పుల జూన్ 23 (ప్రజామంటలు): మండలంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ కి ఆత్మ బలిదానం దినోత్సవం నివాళులర్పించారు. జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, నవీన, జిల్లా నాయకులు బండ ప్రసాద్, ఎర్రవల్లి ప్రతాప్, తలకోకుల శ్రీనివాస్ నర్మెట మండల అధ్యక్షుడు రాజు నాయక్, రామ్ బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపక్షం రిపోర్టర్ కు పితృవియోగం



భీమదేవరపల్లి జూన్ 23 (ప్రజామంటలు): మండలం లోని ముత్తారం గ్రామానికి చెందిన ఒకప్పటి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రస్తుత బిజెపి దళిత యువమోర్చా మండల అధ్యక్షులు, ప్రజాపక్షం రిపోర్టర్ మాట్ల హరికుమార్ తండ్రి మాట్ల మొగిలి గురువారం రాత్రి గుండె పోటుతో ఆకస్మికంగా మరణించారు. వారి మృతి పట్ల భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జాన రమేష్, ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి రమణారెడ్డి, కార్యవర్గ సభ్యులు సంతాపం వెలిబుచ్చారు.

# అమరవీరుల స్తూపం కూల్చివేత

**తెలంగాణ ఉద్యమ విద్రోహం**

**వీరులారా వందనం విద్యార్థీ...అమరులారా వందనం పాదాలకు**

**గుండెల్లో గుడి కడుతం...పోరు దండం పెడుతం**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం స్వబ్బండ వర్గాల ప్రజలు తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (జే.ఏ.సి.) ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న సందర్భంగా ఈ ఉద్యమం లో అమరులైన వారిని స్మరిస్తూ రూపు దిద్దుకున్న పై పాట తెలంగాణ ప్రాంత ప్రజల గుండెలను బరువెక్కించి ఉద్యమ పోరును ఉధృతం చేసింది. అలాంటి అనేక సందర్భాలు నుండి అందిన చైతన్యంతో హుజురాబాద్ జే.ఏ.సి. హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద దాదాపు రెండు సంవసత్తరాల పాటు నిర్వహించిన దీక్షా శిబిరం వద్ద వేలాది మంది ప్రజలు దీక్షల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్రం ఏర్పడేంతవరకు తమ పోరాటాన్ని కొనసాగించారు. ఈ పోరాటంలో భాగంగానే హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ఏడుగురు యువతీ, యువకులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మబలిదానాలు చేసుకుని అమరులైనారు. హుజురాబాద్ ప్రాంతంలోని ఏ గ్రామానికి చెందిన వారైనా అమరుని పార్థీవదేహాన్ని హుజురాబాద్ లోని దీక్షా శిబిరానికి తరలించి, శిబిరానికి పక్కనే ఉన్న అమరుల స్తూపం వద్ద సదరు అమరునికి ప్రజలు, ఉద్యమకారులు ఘనమైన నివాళులు అర్పించి, అమరుని పార్థీవదేహాన్ని పట్టణంలో ఊరేగించేది. ఈ సందర్భంగా పోలీసులకు, ఉద్యమకారులకు మధ్య అనేక సందర్భాల్లో ఘర్షణలు జరిగేటివి.

హుజురాబాద్ పట్టణంలో ప్రజలు నిర్మించుకున్న అమరవీరుల స్తూపం ఈ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో ప్రధాన భూమికి పోషించింది. హుజురాబాద్ పట్టణ ప్రజలకే కాదు, హుజురాబాద్ డివిజన్ లోని అన్ని వర్గాల ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రెట్టింపు చేసింది. రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ప్రాంతంలో ఎక్కడైనా ఎవ్వరైనా ఆత్మబలిదానం చేసుకున్నా వారిని స్మరిస్తూ ఇక్కడి అమరవీరుల స్తూపం వద్ద జే. ఏ.సి. ఆధ్వర్యంలో ప్రజలు, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించి ఉద్యమ చైతన్యాన్ని పొందేవారు. రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ గారిని స్మరిస్తూ తెలంగాణ ఆత్మలైన ప్రజాకవి కాళోజీ నారాయణరావు, ప్రొ. కొత్తపల్లి జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, బియ్యాల జనార్ధన్ రావు, బెల్లి లలితక్క, గూడ అంజన్న, శ్రీకాంతాచారి, పోలీసు కిష్టయ్య, యాదయ్య లాంటి అనేక మంది అమరుల జయంతులను, వర్ధంతులను ఈ స్తూపం వద్దనే జరుపుకునేది. ఈ ప్రాంతానికి చెందిన అన్ని పార్టీల అగ్రనాయకులు ఈ స్తూపం వద్ద అమరులకు నివాళులు అర్పించిన సందర్భాలు ఎన్నో...ఎన్నెన్నో...

హుజురాబాద్ పట్టణతో పాటు,ఈ ప్రాంతంలోని ప్రజలు తెలంగాణ రాష్ట్ర కోసం అమరులైన వీరుల రూపాన్ని ఈ స్థూపంలో అపురూపంగా అనునిత్యం చూసుకుంటారు. ఇలాంటి చరిత్రను కలిగివున్న హుజురాబాద్ పట్టణంలోని అమరుల స్థూపాన్ని మున్సిపల్ అధికారులు అకారణంగా కూల్చివేసారు.ఇన్ని సంవత్సరాలుగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందిని కలిగించని అమరవీరుల స్తూపం ఇప్పుడే ప్రజలకు ఎందుకు అంతరాయంగ మారిందో తెలియదు. పైగా ఇదే మున్సిపాలిటీ (నిర్మిస్తున్నప్పుడు మేజర్ గ్రామ పంచాయతీ) నుండి అనుమతులను పొంది ప్రజలు నిర్మించుకున్నదే అమరుల స్తూపం. మున్సిపాలిటీ అధికారులు ఈ స్థూపాన్ని కూల్చి వేసి,దాని పక్కనే వరంగల్ వెళ్లే ప్రధాన రహదారిపై అమరుల పేరిట మరో స్థూపాన్ని ఏర్పాటు చేశారు. నూతనంగా నిర్మించిన అమరుల స్తూపం మున్సిపాలిటీ పరిధిలోనిదే కావచ్చు, కానీ ఒక నియోజకవర్గ కేంద్రం, రెవిన్యూ డివిజన్ కేంద్రం అన్న వాస్తవాన్ని గుర్తించక పోవడం మున్సిపల్ అధికారుల అవగాహాన్ని రాహిత్యాన్ని తెలుపుతుంది. అమరుల స్తూపం తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర సాధనకోసం అమరులైన వీరుల ఆకాంక్షలకు ప్రతిరూపం. హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ స్తూపం పై రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన హుజురాబాద్ ప్రాంత అమరుల పేర్లను స్థూపంపై చేర్చి అమరుల త్యాగాలను శాశ్వతంగా ప్రజల్లో నిలపాలన్నా సోయి మున్సిపాలిటీ అధికారులకు లేకపోవడం గమనార్హం. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరులైన సమరయోధుల పేర్లను పక్కనే మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న స్థూపం పై చూసైనా మున్సిపల్ అధికారులకు కనువిప్పు కల్గకపోవడం విడ్డూరంగా ఉంది. ఇది ప్రజా చరిత్ర నిర్మాణంలో అధికారుల తప్పిదంగా చూడవలసి ఉంది. స్థానిక సంస్థల్లో పనిచేసే అధికారులు ప్రజల అవసరాలను తో పాటు మనోభావాలను కూడా పరిగణలోకి తీసుకుని పనిచేయాల్సి ఉంటుంది.అలాగే మున్సిపాలిటీ నిధులను మా ఇష్టమున్నట్టుగా వినియోగిస్తామంటే సరిఅయిన విధానం కాదు.మున్సిపాలిటీ నిధులు కూడా ప్రజాలవే అన్న భావన లేకపోవడం దురదృష్టకరం. అధికారులు, ప్రజా ప్రతినిధులు శాశ్వతం కాదు...వస్తుంటారు, పోతుంటారు. కానీ, ప్రజలు శాశ్వతం అన్నది నిజం కదా...! నూతనంగా నిర్మించిన మున్సిపాలిటీ అధికారులు నూతనంగా నిర్మించిన అమరుల స్థూపంపై ఈ ప్రాంతంలో అమరులైన వారి పేర్లు లేకపోవడం చారిత్రిక తప్పిదం. అలా చేయడం తెలంగాణ ఉద్యమాన్ని, అమరులను, ఉద్యమకారులను, ఏకంగా స్వబ్బండ వర్గాల ప్రజల త్యాగాలను మున్సిపాలిటీ అధికారులు అవమానించినట్టుగా భావించవలసి వస్తుంది. ఆఘమేఘాలమీద రాజకీయ ఒత్తిళ్లకు తలవొగ్గి ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా పనిచేసే అధికార యంత్రాంగం వున్నప్పుడు అలాంటివి పునరావృతమౌతాయాని హుజురాబాద్ ప్రజాలనుండి వస్తున్న ఆరోపణ. అలాగే హుజురాబాద్ ప్రాంత అమరుల పేర్లను విస్మరించి, ఇక్కడ తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధంలేని అధికారుల, ప్రజా ప్రతినిధుల పేర్లు అమరుల స్తూపం శిలాఫలకంపై ఎందుకు పెట్టారరని ప్రజల నుండి వస్తున్న మరో తీవ్రమైన ఆరోపణ. వీటిని నివృత్తి చేసుకోవలసిన బాధ్యత సంబంధిత అధికారులదే. ప్రజల చరిత్రను, త్యాగాలను ప్రజాఉద్యమాల చరిత్రను చెరిపి వేయాలనుకుంటే ఎంత పెద్ద నియంతకు కూడా సాధ్యం కాదన్నది చరిత్ర చెబుతున్న సత్యం. ప్రజలు తమ చరిత్రను తామే నిర్మించుకుని,ప్రజలకోసం ఆత్మ బలిదానాలు చేసుకుని అమరులైన వారి త్యాగ చరితను గుండెల్లో గుడికట్టుకుని భావి తరాలకు చేరవేస్తుంటారు.ఈ ప్రస్థానానికి పాలకుల,అధికారుల ప్రమేయం అవసరం లేదు.

**ఒక కవి అన్నట్టు...రాజ్యాలేలిన రాజులు పోయిరి ఈ మట్టిలో కలసి...ప్రజల కోసం పోరాడిన వీరులు నిలిచిరి ఈ భూమిలో వెలిసి..**

**అమరులను, ఉద్యమాలను, ఉద్యమకారులను చెరిపివేయాలంటే ఎంతటి బలవంతునికైనా సాధ్యం కాదు. ఇది అక్షర సత్యం. అప్పుడు..ఇప్పుడు...ఎప్పుడైనా ప్రజలే చరిత్ర నిర్మాతలు...నూతన చరిత్రను సృష్టిస్తారు.అమరులారా మీకు వందనం...వీరులారా మీకు వందనం...జై తెలంగాణ! జైజై తెలంగాణ!!**

**తెలంగాణ జె.ఏ.సి. .... హుజురాబాద్....**

# వయోధికులకు ప్రభుత్వం ఆసరా

కోరుట్ల జూన్ 23 (ప్రజామంటలు): సీనియర్ సిటీజన్స్ (వయో వృద్ధుల) కోసం ప్రభుత్వం ఆసరాగా ఉందని, వయోధికుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కోరారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ఆ సంఘ కార్యాలయంలో ప్రపంచ వయోధికుల వేధింపుల నివారణ వారోత్సవాల సందర్భంగా వయోధికుల రక్షణ, పోషణ సంక్షేమ చట్టం–అవగాహన అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా, ప్రధాన వక్తగా హాజరయ్యారు. చట్టంలోని సెక్షన్ 21 ప్రకారం వయోధికుల ప్రాణాలకు, ఆస్తులకు పోలీసు శాఖ సంపూర్ణ రక్షణ కల్పించాలని, అందులో భాగంగా ప్రతి పోలీసు స్టేషన్ లో సీనియర్ సిటీజన్స్ ప్రతినిధులు,స్టేషన్ అధికారితో కూడిన వాలంటరీ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. చివరి మజిలీలో అవస్థలు, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరాదరణకు గురైన వయోధికులైన తల్లిదండ్రులు సంబంధించిన రెవెన్యూ డివిజన్ అధికారికి ఫిర్యాదు చేస్తే వారి సమస్య పరిష్కారం



అవుతుందన్నారు. ఆర్డీవో తీర్పును పాటించక పోతే 3 నుంచి 6 నెలల జైలు శిక్ష విధించే వీలుందన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో తమ అస్సోసియేషన్ వినతి మేరకు రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ డే కేర్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర సంక్షేమ శాఖ డైరెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారని, త్వరలో ఏర్పాటు అయ్యే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో జిల్లాలో వయోధికుల రక్షణ చట్టం అమలుకు మెట్ పల్లిఆర్డీవో టి. వినోద్ కుమార్ పకడ్బందీగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో వయోధికులకు తమ అస్సోసియేషన్ అండగా ఉంటుందని, కోరుట్ల డివిజన్ లో తమ అస్సోసియేషన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,మెట్ పల్లి డివిజన్ లో అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌదాల కమలాకర్ లను సంప్రదించాలని సూచించారు. కోరుట్ల నియోజకవర్గంలో వయోధికులకు ఆసరా కోసం రాష్ట్రంలోని అత్యధిక పెన్షన్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు తమ అస్సోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సులో జిల్లా ఉపాధ్యక్షుడు పి.సి. హన్మంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి ఎన్.లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దిన్, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌదాల కమలాకర్, వెంకటేశ్వరరావు, సాజిద్ అలీ, గంగారాం, మండలాల, గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జూన్ 25న ముదిరాజ్ నేత పుష్పలత దీక్ష




సికింద్రాబాద్ జూన్ 23 (ప్రజామంటలు): ముదిరాజ్ ల చిరకాల వాంఛ అయినటువంటి బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మార్చాలనే డిమాండ్ సాధనకు ఈనెల 25 ఆదివారం హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద నిరాహార దీక్ష చేయనున్నట్లు ముదిరాజ్ నేత కోట్ల పుష్పలత ముదిరాజ్ తెలిపారు. గత కొన్నేండ్లుగా అమలు కాని హామీగా మిగిలిన బీసీ ఏ లోకి ముదిరాజ్ లను మార్చాలనేది ఏ రాజకీయ పార్టీ నాయకులు కూడ పట్టించుకోవడం లేదన్నారు. దశాబ్దాల తరబడిగా రాష్ట్రంలో అధిక సంఖ్య జనాభా కలిగిన ముదిరాజ్ లను కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే చూసిన పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీ ఏ గ్రూప్ సాధనకు ఓ ముదిరాజ్ ఆడబిడ్డ తలపెట్టిన నిరాహార దీక్ష కార్యక్రమానికి తరలివచ్చి పార్టీలకతీతంగా నాయకులు సంఘీబావం తెలపాలని ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు కోరారు.

## డబల్ ఇంజన్ సర్కార్ వస్తేనే తెలంగాణలో ప్రజాస్వామ్యం బతుకుతుంది



తరిగొప్పుల జూన్ 23 (ప్రజామంటలు): బిజెపి మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రెండవ రోజు మహాజన్ సంపర్క్ యోజన లో భాగంగా 9 సంవత్సరాల నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ఇంటింటా తిరిగి ప్రజలకు వివరించి పాంప్లెన్స్, డోర్ స్టిక్కర్స్ ,అతికించి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతుగా 9090902024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పియడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప మాట్లాడుతూ.... నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారానే దేశంలోని రైతులందరూ అభివృద్ధి చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, అసెంబ్లీ కన్వీనర్ జనగామ బల్ల శ్రీనివాస్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అఫ్జల్ పాషా, యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఈర్ల నవీన్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మచారి, ముక్కెర అశోక్, ఉపాధ్యక్షులు కొన్నిరాజు, తలకొక్కుల శ్రీనివాస్, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి ప్రతాప్ మండల కో కన్వీనర్ మేకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



### నివాళులు అర్పించిన జిల్లా బిజెపి నాయకులు

జగిత్యాల జూన్ 23 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలో భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్లో జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా బిజెపి నాయకులు ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు అల్లే గంగారెడ్డి మాట్లాడుతూ.... జమ్మూ కశ్మీర్ స్వయం ప్రతిపత్తి రద్దు (ఆర్టికల్–370) కోసం అవిశ్రాంతంగా పోరాడిన ఘనత జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీకే దక్కుతుందని ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, దేశ సమగ్రత నినాదంతో ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా బలమైన గళం వినిపించిన వ్యక్తి శ్యామ ప్రసాద్ ముఖర్జీ మాత్రమేనని గుర్తు చేశారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ కన్న కలలను నెరవేర్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ బోగ శ్రావణి, కొక్కు గంగాధర్, జిల్లా బిజెపి నాయకులు డాక్టర్ శైలేందర్ రెడ్డి, పన్నాల తిరుపతిరెడ్డి, వీరబత్తిని అనిల్ రెంటం జగదీష్, చింత అనిల్, బిజెపి నాయకులు, యువ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానస లో ఫ్రెషర్స్ డే వేడుకలు




జగిత్యాల జూన్ 23(ప్రజామంటలు): మానస ఎక్స్ లెన్స్ స్కూల్లో న్యూబీఎస్ కార్నివా 2023 పేరిట నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు చూపరులను ఆకట్టుకొని అలరించాయి. శుక్రవారం కొత్తగా మానస స్కూల్ లో ప్రవేశాలు పొందిన విద్యార్థులను ఘనంగా స్వాగతం పలికేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం ఆసాంతం అందరిని ఆకట్టుకొంది. కొత్తగా చేరిన విద్యార్థులు పాత వారితో సమానంగా వివిధ సాంస్కృతిక పాల్గొని తమ ప్రతిభను చాటుకోవడం కొసమెరువు. ఇందులో మ్యాజిక్ షో, రూబిక్ క్యూబ్ ప్రదర్శన, భక్తి పాటల పోటీ, జానపద నృత్యాలు, నాటికలు, వెస్ట్రన్ డాన్స్ వంటి ప్రదర్శనలతో ఎంతగానో ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రజిత రావు మాట్లాడుతూ.... కొత్తగా ప్రవేశాలు పొందిన విద్యార్థులు పాతవారిని మించిపోయేలా చేసిన ప్రదర్శనలు అభినందనీయమన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణమే లక్ష్యంగా అందరం కలిసి పనిచేస్తూన్నామన్నారు. మాపై నమ్మకంతో తమ పిల్లలను మా పాఠశాలలో చేరుస్తున్న తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగుణంగా విద్యాబోధన ఉంటుందని ప్రిన్సిపల్ రజితా రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, మౌనికా రావు, సుమన్ రావు తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు ఉన్నారు.

## యువతను క్రీడల్లో ప్రోత్సహించడమే ఈ రన్ ముఖ్య ఉద్దేశం

### జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్



జగిత్యాల జూన్ 23 (ప్రజామంటలు): యువతను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించడమే ఈ రన్ ముఖ్య ఉద్దేశం అని జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ అన్నారు. ఈ మేరకు జగిత్యాల పట్టణంలో యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ మరియు ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపిక్ డే రన్ 2023 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణంతో పాటు జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు, యువకులు, మహిళలు, పి ఈ టి లు, క్రీడా సంఘాల బాద్యులు పాల్గొనగా వారిని ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ మకరంద్ గారు మాట్లాడుతూ ఒలంపిక్ డే రన్ అనేది అందరిని క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించడమే అంతర్జాతీయ ఒలంపిక్ అసోసియేషన్ ముఖ్య ఉద్దేశం అని, ప్రతి సంవత్సరం జూన్ 23 న నిర్వహించే ఒలంపిక్ డే రన్ ని జిల్లాలో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. అలాగే జిల్లా నుండి పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లోనే కాకుండా అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో కూడా పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.జిల్లా యువజన సర్వీసులు మరియు క్రీడా అభివృద్ధి అధికారి డా. భోనాగిరి నరేష్ గారూ మాట్లాడుతూ.... జిల్లా ఒలంపిక్ డే రన్ 2023 మాత్రమే కాకుండా జిల్లాలో నిర్వహించే క్రీడా కార్యక్రమాలు ఏవైనా విజయవంతం చేయటానికి డిపార్ట్మెంట్ తరుపున సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డీ.ఈ, జిల్లా పెటా అధ్యక్షులు పడాల విశ్వప్రసాద్, పీ.డీ. లు మరియు పీ.ఈ.టీ లు హరి రామ్, కృష్ణప్రసాద్, రవి, రామ్ నాయక్, కోటేశ్వర రావు, అజయ్ బాబు, వేణు, గంగాధర్, సుధాకర్, శ్రీనివాస్, శ్రీరామ్, మంగ, ధర్శిక, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



నరేంద్ర మోడీ సుపరిపాలన కు మద్దతుగా నిలుద్దాం అంటూ.... మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ ప్రభుత్వ తొమ్మిదేళ్ల సుపరిపాలనకు మద్దతుగా నిలుస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ

## ప్రధాని మోదీ 9 సంవత్సరాల ప్రగతిపై కరపత్రాలు, బుక్ లెట్స్ అందించిన నిజామాబాద్ ఎంపీ అరవింద్



జగిత్యాల జూన్ 23 (ప్రజామంటలు): మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 9 సంవత్సరాల పరిపాలన గురించి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ వివరిస్తూ.... జగిత్యాల పట్టణంలోని వివిధ వార్డుల్లో కొందరు ప్రముఖులను కలిశారు. ఇందుకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 9 సంవత్సరాల పరిపాలన గురించి రూపొందించిన కరపత్రాలను బుక్ లెట్స్ ను వారికి అందించారు.ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ...ప్రధానమంత్రి నరేంద్రమోదీ 9 సంవత్సరాల పరిపాలనలో ప్రజాకర్షిత, ప్రజా సంక్షేమ పథకాలు, ఆర్థికాభివృద్ధి, దేశవిదేశాల్లో భారత దేశ ఆర్తిక వ్యవస్థ బలోపేతం కోసం చేసిన కృషి, దేశ రక్షణ, విదేశీ వ్యవహారాలు తదితర అభివృద్ధి అంశాలతో కూడిన కరపత్రాలను పట్టణంలోని పలువురు వ్యక్తులను కలిసి అందజేసి వివరించడం జరిగిందన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రం లో ఇ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి, కొక్కు గంగాధర్, జిల్లా బిజెపి నాయకులు డాక్టర్ శైలేందర్ రెడ్డి, పన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు రెంటం జగదీష్, చింత అనిల్, బిజెపి నాయకులు యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్లో 26 మంది పట్టివేత

### కౌన్సిలింగ్ ఇచ్చిన సి.ఐ. నటేష్




జగిత్యాల జూన్ 23 (ప్రజామంటలు): జగిత్యాల పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న 26 మంది పట్టుబడ్డట్లు ట్రాఫిక్ ఎస్ ఐ రామచంద్రము పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో జగిత్యాలలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 26 మందిని పట్టుకొన్నామని వీరందరినీ కోర్టులో హాజరుపరుచగా వీరందరికి కోర్టు 26 వేల జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ ఎస్ ఐ పేర్కొన్నారు. వీరందరికి సి.ఐ. నటేష్ కుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాల్లో మీపై ఆధారపడ్డ కుటుంబాలు ఇబ్బందుల్లో పడతాయని సి.ఐ. అన్నా రు. ఇలాంటి తప్పిదాలు మరోసారి చేసేముందు మీపై మీ కుటుంబాలు ఆదారపడ్డాయన్న విషయాన్ని మరిచిపోరాదని సి.ఐ. నటేష్ కుమార్ హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.

## పోచమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



గొల్లపెల్లి జూన్ 23 (ప్రజామంటలు): మండలం లోని ఇస్రాజ్ పల్లె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన రైతు సంఘం అధ్యక్షుడు సాన రవీందర్ దంపతులు రూ.6002 విరాళం ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి విరాళం అందచేసిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిర్ర గంగాధర్, ఉపసర్పంచ్ కొండా వెంకటేష్ గౌడ్, రైతు సంఘం అధ్యక్షుడు సాన రవీందర్, నాయకులు కందుకూరి చిరంజీవి, కందుకూరి శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, అందె సత్తయ్య, బైరం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ పై అఖిల పక్ష సమావేశానికి బీ.ఆర్.ఎస్. హాజరు

హైదరాబాద్జూన్23(ప్రజామంటలు): మణిపూర్ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై చర్చించేందుకు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలో న్యాఢిల్లీలోని పార్లమెంట్ లైబ్రరీ బిల్డింగ్ లో జరుగనున్న అఖిల పక్ష సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ తరపున రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ హాజరుకానున్నారు. ఈ మేరకు బీ.ఆర్.ఎస్. పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకున్నారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు వినోద్ కుమార్ బీ.ఆర్.ఎస్. తరపున న్యాఢిల్లీలో జరిగే అఖిల పక్ష సమావేశంలో తన వంతు పాత్ర పోషించనున్నారు.

## స్థిర సంకల్పమే నిజమైన బలం

తిరుమల,జూన్ 23 : స్వశక్తిని విడిచి పరాధీనులమై దీనంగా జీవించడం అవమానకరం. మనిషి ఎప్పుడూ ధైర్యంగా నిశ్చయ భావంతో అడుగులు ముందుకు వేసి బతకాలని కోరుకుంటాడు. ఆత్మవిశ్వాసం, స్థిరత్వం– విజయాలకు, సంతోషకరమైన జీవితాలకు మార్గాలు. ఎవరో వచ్చి మన కష్టాలను తీరుస్తారని ఆశించడమంత అజ్ఞానం మరొకటి లేదు. తన శక్తియుక్తులపై మనిషికి నమ్మకం ఉండాలి. మనలోని ప్రాజ్ఞత, వనరులు, సాధన సామగ్రిని కూడగట్టుకొని పరులపై ఆధారపడకుండా అందుకొన్న విజయాలు ఎనలేని ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి.

## వరకట్న వేధింపులతో ఆత్మహత్య కేసులో 14 రోజుల రిమాండ్

తరిగొప్పుల జూన్ 23 (ప్రజామంటలు): మండలంలోని బోజ్యాతాండ గ్రామపంచాయతీ పరిధిలో రూప్ల తండాకు చెందిన భుక్య అనిత ఈనెల జూన్ 13న వరకట్న వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకోగా అనిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై డి. నరేష్ యాదవ్ విచారణ చేపట్టి అనిత భర్త భుక్య అనిల్ మరియు భుక్య రెడ్యా నిందితులుగా నిర్ధారించి వరకట్న వేధింపుల విషయంలో కోర్టుకు తీసుకెళ్లగా జైలు శిక్ష విధించింది. ఏసీబీ దేవేందర్ రెడ్డి వరకట్నం వరకట్న వేధింపుల విషయంలో పూర్తి విచారణ చేపట్టగా బొజ్యా తండా సర్పంచ్ భూక్య తిరుపతి పాత్ర ఉందని శుక్రవారం భుక్య తిరుపతిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా 14 రోజుల పాటు రిమాండ్ విధించారు.

## ఫార్మా కంపెనీలో ఉద్యోగాల కొరకు జగిత్యాలలో 28న జాబ్ మేళా

జగిత్యాల జూన్ 23 (ప్రజామంటలు): హైదరాబాద్ లో గల ప్రముఖ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో జూన్ 28 తేదీన జగిత్యాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నోడల్ అధికారి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ (ఎంపీసీ , బైపీసీ) 2022–2023 విద్యా సంవత్సరము లో పాసైన అభ్యర్థులకు మాత్రమే హాజరు కావచ్చు. నెలకు 11 వేల వేతనం, సబ్సిడీస్ క్యాంటీన్ మరియు హాస్టల్ వసతి, కంపెనీ ఫ్రీ ట్రాన్స్ పోర్ట్ సదుపాయం కలదని తెలిపారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు కంపెనీవారి నిధులచే ప్రముఖ యూనివర్సిటీ నుండి 3 సంవత్సరాల డిగ్రీ చదివించ బడుతుందని, అర్హులైన వారు ఉదయం 9గంటలకు ఎస్కేఎన్ఆర్ బాలుర జూనియర్ కాలేజిలో హాజర్ కావాలి. మరిన్ని వివరాలకి 9182063878 నంబర్ ను సంప్రదించండి.

## కర్నాటకలో పెరిగిన విద్యుత్ ఛార్జీలు

### నిరసనలకు దిగిన బిజెపికి డికె చురకలు

బెంగళూర్,జూన్23 : కర్నాటకలో విద్యుత్ టారిఫ్‌ల పెంపును నిరసిస్తూ బీజేపీ చేపట్టిన నిరసనలపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. వారి నిరసనలను తాను స్వాగతిస్తున్నానని, అసలు ముందు మీ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను గుర్తుకు తెచ్చుకోవాలని కాషాయ నేతలకు డీకే శివకుమార్ సూచించారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ముందుగా నెరవేర్చాలని పట్టుబట్టారు. విదేశాల్లో మూలుగుతున్న బ్లాక్ మనీని రప్పించి పేదల ఖాతాల్లో రూ. 15 లక్షలు వేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ ఏమైందని ఆయన నిలదీశారు. ఏటా కోటి ఉద్యోగాలు కల్పిస్తామని బీజేపీ ఇచ్చిన వాగ్దానం ఏమైందని, ఉద్యోగాలు ఎక్కడని డీకే ప్రశ్నించారు. కాగా కర్నాటకలో 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆయా హామీల అమలుకు నిధులపై తర్జనభర్జనలు పడుతోంది. విద్యుత్ టారిఫ్‌లు పెంచడంతో ప్రజల నుంచి వ్యతిరేకత వస్తోంది. పవర్ టారిఫ్‌ల పెంపునకు వ్యతిరేకంగా పరిశ్రమల సంఘాలు నిరసనలకు పిలుపు ఇచ్చాయి.

## బాలవికాస ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన



హుస్నాబాద్ 23 జూన్ (ప్రజామంటలు): వితంతువులపై వివక్ష ను రూపుమాపడం కోసం తోటపల్లి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో మహిళలతో మీటింగ్ ఏర్పాటు చేసి వారిలో అవగాహన కల్పించడం కోసం ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ మాజీ సర్పంచ్ బాలవికాస వాటర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేడం లింగమూర్తి మాట్లాడుతూ ఆడవారికి చిన్న వయసులో భర్త చనిపోతే వీలైతే వారికి మళ్ళీ పెళ్లి చేయండి కొంత వయసు మీద పడ్డ వారి భర్త చనిపోతే శుభకార్యాలకు దూరం పెట్టడం జరుగుతుంది భర్త చనిపోయినంత మాత్రాన వారిని సమాజం చిన్నచూపు చూసుకుంటూ వారికి ఎంతో మనోవేదనను గురిచేస్తున్నాం వారిని అలా చూడకుండా మనము మంచి మనసుతో చూసి వారిని ఆదరించి అన్ని విషయాలలో చేదోడువాదోడుగా ఉంటూ వారికి మనోధైర్యం నింపాల్సిన బాధ్యత ఒక మహిళలుగా మీ అందరి పైన ఉంది అని మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు మేనేజర్ యూనియన్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మేడం, అడ్వకేట్ సుంకే రాజశేఖర్, కోఆర్డినేటర్లు జ్యోతి, నిర్మల అధ్యక్షురాలు కవిత, స్వప్న, లక్ష్మి, గ్రామంలో ఉన్న మహిళా సంఘాల లీడర్లు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూన్ 25 న విజయవాడలో జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ సమావేశం

జగిత్యాలజూన్23(ప్రజామంటలు): జాతీయ మానవహక్కుల కౌన్సిల్ జాతీయస్థాయి సమావేశంతో పాటు అవార్డు ఫంక్షన్ ఈనెల 25 ఆదివారం విజయవాడలో జరుగుతుందని సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావు ప్రకటనలో తెలిపారు. విజయ వాడలోని మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో సమావేశం జరుగుతుందని ఇందులో జాతీయ చైర్మన్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ కృష్ణ కిషోర్ తో పాటు జాతీయ, రాష్ట్రస్థాయి సంఘం నాయకులు, ఇతర ప్రముఖులు హాజరువుతున్నారని తెలిపారు.

## ఖమ్మం జిల్లలో విషాద ఘటన

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య

ఖమ్మం,(ప్రజామంటలు) : ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పాతకారాయిగూడెంలో విషాదం చోటుచేసుకున్నది. పాతకారాయిగూడెంలోని మామిడి తోటలో ఉన్న ఓ చెట్టుకు ఉరివేసుకుని ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. కుమార్తెతో సహా తల్లిదండ్రులు బలవన్మరణానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతులను కృష్ణయ్య, సుహాసిని వారి కుమార్తె అమృతగా గుర్తించారు. సుహాసిని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నదని, దీంతో మనస్తాపం చెంది కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఫేస్‌బుక్ లైవ్‌లో టెక్కీ ఆత్మహత్య

హైదరాబాద్,జూన్22(ప్రజామంటలు): హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఫేస్‌బుక్ లైవ్ పెట్టి ఆత్మహత్యకు పాల్పడింది. సన అనే యువ తి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తోంది. కొంతకాలం క్రితం ఆమె హేమంత్ అనే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. పెళ్ళైన నాటి నుంచి ఆమెను అత్తమామలు తరచూ వేధించడం మొదలు పెట్టారు. అది చాల దన్నట్టు భర్త హేమంత్ సైతం మరో అమ్మాయికి దగ్గరయ్యాడు. సనకు భర్త నుంచి కూడా వేధింపులు మరింత ఎక్కు వయ్యాయి. 5 నెలల నుంచి వేధింపులు భరించి భరించి విసుగు చెం దిన సన ఫేస్ బుక్‌లో లైవ్ వీడియో పెట్టి తన బాధనంతా వివరించి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందు కున్న పోలీసు లు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సనమృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు?న్నారు.

## కానూరు ట్రస్ట్ భూములపై పోలీసుల వేధింపులు

### పంజాగుట్ట స్టేషన్‌లో కుటుంబరావు ఫిర్యాదు

హైదరాబాద్,జూన్22(ప్రజామంటలు) :విజయవాడ శివారులో ఉన్న కానూరు ట్రస్ట్ భూముల విషయంలో ఎన్‌ఆర్‌ఐ శ్రీనివాసరావును ఏపీ పోలీసులు వేధించారంటూ ఏపీ ప్లానింగ్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ కుటుంబరావు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై శుక్రవారం కుటుంబరావు మాట్లాడుతూ.. కానూరు ట్రస్ట్ భూములను కాజేయాలని వైసీపీ నేతలు చూస్తున్నారని ఆరోపించారు. ట్రస్ట్ భూములు పరిరక్షించేందుకు ఎన్‌ఆర్‌ఐ శ్రీనివాస్ రావు న్యాయ పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఎలాగైనా భూములు దక్కించుకోవాలనే వైసీపీ నేతలు ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే పెనుములూరు పోలీస్ స్టేషన్‌లో కుదరవల్లి శ్రీనివాసరావుపై అక్రమంగా కేసు పెట్టారని మండిపడ్డారు. యాదగిరి గుట్టకు వెళ్లి వస్తున్న కుదరవల్లి శ్రీనివాసరావు కూతురును, కుటుంబ సభ్యులను ఏపీ పోలీసులు కిడ్నాప్ చేశారన్నారు. వారు అడ్డగించి ఓ ప్రైవేటు కారులో నలుగురు కానిస్టేబుల్స్ మహిళలు అని కూడా చూడకుండా అసభ్యంగా ప్రవర్తించి కిడ్నాప్ చేశారన్నారు. ఇద్దరు మహిళలను ఉద యం 11 గంటలు నుంచి రాత్రి 7 వరకు బందీగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక కోర్టుకు వెళ్లిన కుదరవల్లి శ్రీనివాసరావు ను కూడా వైసీపీ నేతలు కిడ్నాప్ చేయాలని ప్రయత్నం చేశారన్నారు. కుదరవల్లి శ్రీనివాసరావు కుమార్తె, బావమర్ది, ఆయన సతీమణి, కుమా రుడిని వాహనం అడ్డగించి మఫ్టీలో ఉన్న కానిస్టేబుళ్లు తీసుకెళ్లారని తెలిపారు. కుమార్తె సెల్ నుంచి శ్రీనివాసరావు ఆచూకి కనుగొనేందుకు ప్రయత్నం చేశారన్నారు. డయల్ 100కు కాల్ చేయడంతో తెలంగాణ పోలీసులు స్పందించి కాపాడినట్లు చెప్పారు. ఆపై అక్రమంగా నిర్బం ధించారంటూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. కేసు రిజిస్టర్ చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని... న్యాయపోరాటం చేస్తామని కుటుంబసభ్యులు చెబుతున్నారని కుటుంబరావు వెల్లడించారు.

## పవన్ కళ్యాణ్ వల్లనే కాపుల్లో చిచ్చు

### వెంటనే ముద్రగడకు క్షమాపణలు చెప్పాలి

### జనసేనానికి పోసాని కృష్ణమురళి డిమాండ్

### తనపై పోటీ చేసి గెలవాలని ముద్రగడ సవాల్

విజయవాడ,జూన్23 : జనసేన అధినేత పవన్ కళ్యాణ్, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మధ్య మొదలైన వివాదం మరింత ముదురుతోంది. వారాహి విజయయాత్రలో భాగంగా కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి, కాపు నేతలపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే ముద్రగడ పద్మనాభం ఘాటుగా స్పందించగా.. తాజాగా పోసాని కృష్ణమురళి కూడా జనసేనానిపై విరుచుకుపడ్డారు. పవన్‌కళ్యాణ్ వెంటనే ముద్రగడకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ కంటే కూడా ముద్రగడ గొప్ప లీడర్ అని పోసాని కృష్ణమురళి అన్నారు. ఆయన ఏ రోజు రాజకీయంగా, ఆర్థికంగా లబ్ది పొందలేదని తెలిపారు. ముద్రగడకు వెంటనే పవన్ కళ్యాణ్ క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ వల్లే కాపుల్లో చిచ్చు మొదలైందని ఆరోపించారు. చంద్రబాబు డైరెక్షన్‌లోనే పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నారని విమర్శించారు. పవన్ కళ్యాణ్ తప్పు చేస్తున్నావ్ అని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలుస్తాడో లేడో కూడా తెలియదని ఎద్దేవా చేశారు. సినిమా ఆర్టిస్ట్ అని మాత్రమే పవన్‌ను చూసేందుకు జనాలు వస్తున్నారని విమర్శించారు. అయినా పవన్ కళ్యాణ్ కాపులను తిట్టి చంద్రబాబును పొగడ్డమేంటని ప్రశ్నించారు. ఈ రోజుల్లో కూడా చంద్రబాబుకి సపోర్ట్ చేయడమేంటని నిలదీశారు. లోకేశ్, చంద్రబాబు కంటే పవన్‌కళ్యాణ్ చాలా మంచివాడు.. ఇప్పిడిలా ఎందుకు అయిపోయాడో తెలియడం లేదని అన్నారు. మీ కాపుల్ని తిట్టుకుని నువ్వే దూరం చేసుకుంటున్నావని పవన్‌కు పోసాని సూచించారు. చంద్రబాబు ఏ రోజు తన వర్గం నేతలను తిట్టలేదని గుర్తుచేశారు. అభిమానుల చేత బండబూతులు తిట్టించడం మగతనం కాదని.. సినిమాల్లో తప్ప రాజకీయాల్లో హీరో కాదనే విషయాన్ని పవన్ కళ్యాణ్ గుర్తించాలని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఎద్దేవా చేశారు. కాపుల గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడుందని పవన్‌పై విరుచుకుపడ్డారు. మీ బెదిరింపులకు భయపడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. కాకినాడలో పోటీచేయడం చేతకాకపోతే.. పిఠాపురంలో తనపై పోటీ చేసి గెలవాలని సవాలు విసిరారు. ఈ మేరకు పలు ప్రశ్నలతో పవన్ కళ్యాణ్‌పై లేఖాస్త్రాన్ని సంధించారు. మరోవైపు పవన్ కళ్యాణ్ పొలిటిషీయనే కాదు.. పెయిడ్ ఆర్టిస్ట్ అని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. పవన్ చదివేది చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టేనని విమర్శించారు. చంద్రబాబుకు ప్రజాసమస్యలు ఏ మాత్రం పట్టవని అన్నారు.



# నెలరోజులపాటు జగనన్న సురక్ష

### క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించిన జగన్

### కలెక్టరేట్ల నుంచి పాల్గొన్న అధికారులు నేతలు



అమరావతి,జూన్23 :రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో నెల రోజుల పాటు నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని క్యాంపు కార్యాలయం నుంచి సీఎం వైయస్.జగన్. లాంఛనంగా ప్రారంభించారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ కె వి రాజేంద్రనాథ్ రెడ్డి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, వ్యవసాయ, సహకారశాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది, ఆహార,పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ కార్యదర్శి హెచ్ అరుణ్ కుమార్, సీసీఎల్ఏ కార్యదర్శి ఏ ఎండి ఇంతియాజ్, గృహనిర్మాణశాఖ ఎండి జి లక్ష్మీషా, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ పి కోటేశ్వరరావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ ఏ సూర్యకుమారి, గ్రామ, వార్డు సచివాలయాలశాఖ అదనపు డైరెక్టర్ భావన, ఇతర ఉన్నతాధికారులు హాజరు. రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో జులై 1వ తేదీ నుండి నెల రోజుల పాటు నిర్వహించే 'జగనన్న సురక్ష ' కార్యక్రమాన్ని శుక్రవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. నెల్లూరులోని కలెక్టరేట్ ఆవరణలోని తిక్కన ప్రాంగణం నుంచి 'జగనన్న సురక్ష ' కార్యక్రమం ప్రారంభోత్సవ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఏపి బోర్డ్ ఆఫ్ కమ్యూనిటి డెవలప్మెంట్ ఎడ్యుకేషన్ చైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, కలెక్టర్ యం. హరి నారాయణన్, శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ జిల్లాలో చేపట్టనున్న జగనన్న సురక్ష కార్యక్రమం కార్యాచరణ ప్రణాళిక ఏర్పాట్లును ముఖ్యమంత్రి కి వివరిస్తూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జగనన్న సురక్ష కార్యక్రమానికి అన్నీ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు జరిగేలా సచివాలయ పరిధిలో టీములను ఏర్పాటుచేయడంతో పాటు గ్రామ, మండల, డివిజన్ మరియు జిల్లా స్థాయిలో అధికారులకు శిక్షణా కార్యక్రమాలను 3 విడతలుగా ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యంగా రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు పర్యవేక్షణాధి కారులను నియమించినట్లు కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలను గ్రామస్థాయి వరకు పంపించడం జరిగిందని, అలాగే ఈ కార్యక్రమంలో జారీచేయనున్న 11 రకాల సేవలకు సంబంధించిన సర్టిఫికేట్లను అందచేయుటకు అవసరమైన స్టేషనరీని, కంప్యూటర్స్ ను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డుస్థాయి నుండి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి పరిష్కరించినవి సంబంధిత ధరఖాస్తుదారుని ఇంటికి వెళ్ళి తెలియచేయడం జరుగుతుందని, సమస్య పరిష్కారం కాకపోతే, ఆ సమస్య ఎందుకు పరిష్కారం కాలేదో వారికి సవివరంగా తెలియచేసేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్, ముఖ్యమంత్రికి తెలియ జేశారు. జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం పటిష్టంగా అమలుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక మరియు ఏర్పాట్లు పట్ల ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ను ప్రత్యేకంగా అభినందించారు. నెల్లూరు జిల్లాలో రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఈ కార్యక్రమ పర్యవేక్షణకు పర్యవేక్షణాధికారులను నియమించినట్లుగా రాష్ట్రంలోని అన్నీ జిల్లాల్లో ఈ విధానాన్ని పాటించాలని ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి, మిగిలిన జిల్లా కలెక్టర్ల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డిఆర్డీఏ, మెప్మా, డ్వామా, హౌసింగ్, ఐసీడీఎస్ పిడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర బాబు, వెంకట్రావు, నాగరాజు, సౌజన్య, డిపిఓ సుస్మిత రెడ్డి, డిటిసి చందర్, సెట్నల్ సిఈఓ పుల్లయ్య, జిల్లా విద్యా శాఖాధికారి గంగా భవానీ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగవరప్రసాద్, ఆర్.ఎం ఆర్టిసి శేషయ్య, సిపిఓ సాలెం రాజు, ఐటీడీఏ పిఓ మందా రాణి, డిడి సోషల్ వెల్ఫేర్ రమేష్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విపక్షాల సమావేశంలో కుదరని ఏకాభిప్రాయం

### పరస్పరం విమర్శలు చేసుకున్న నేతలు

### సిమ్లాలో మరోమారు భేటీ కావాలని నిర్ణయం



పట్నా,జూన్23 : 2024 సార్వత్రిక సమరంలో పాలక బీజేపీని మట్టికరిపించే లక్ష్యంతో బిహార్ సీఎం నితీష్ కుమార్ నివాసంలో జరిగిన విపక్షాల భేటీ అసంపూర్తిగా ముగిసింది. ఈ సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తం కాకపోవడంతో త్వరలో సిమ్లాలో మరోసారి భేటీ కావాలని విపక్ష నేతలు నిర్ణయించారు. బీజేపీని దీటుగా నిలువరించేందుకు విపక్ష నేతలు కలిసికట్టుగా పనిచేయాలని ఈ భేటీలో ఏకాభిప్రాయం వ్యక్తమైనా అందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలు ఓ అంగీకారానికి రాలేక పోయారు. సమావేశంలో విపక్షాల్లో కొన్ని పార్టీలు ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకోవడం దుమారం రేపింది. బిహార్ సీఎం నితీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో బెంగాల్‌లో కాంగ్రెస్ తీరును పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తప్పుపట్టగా, టీఎంసీని దొంగల పార్టీగా కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌధరి అభివర్ణించారు. మనలో మనం విభేదాలతో వీధికెక్కితే అంతిమంగా బీజేపీకి లబ్ది చేకూరుతుందని మమతా బెనర్జీ పేర్కొన్నట్టు సమాచారం. ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో పార్టీలన్నీ తమకు మద్దతు ఇవ్వాలని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కోరగా, ఆర్టికల్ 370పై కేజ్రీవాల్ వైఖరిని ఒమర్ అబ్దుల్లా తప్పుపట్టారు. ఇక బిహార్ సీఎం నితీష్‌కుమార్‌పై ఏఐఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మండిపడ్డారు. నితీష్ దేశ ప్రధాని కావాలని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తాను నిజాలు మాట్లాడతాననే తనను విపక్షాల సమావేశానికి పిలవలేదని అన్నారు. కాగా, కనీస ఉమ్మడి కార్యక్రమం రూపొందించాలని ఈ సమావేశంలో పలు పార్టీలు అభిప్రాయపడ్డాయని తెలిసింది. విపక్ష కూటమికి ఓ సమన్వయకర్తను నియమించాలనే అంశంపైనా ఈ భేటీలో చర్చ జరిగిందని సమాచారం. ఈ సమావేశానికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, శివసేన నేతలు (యూబీటీ) ఆదిత్య ఠాక్రే, సంజయ్ రౌత్ సహా పలువురు విపక్ష నేతలు హాజరయ్యారు. విపక్షాల సమావేశంలో కాంగ్రెస్, టీఎంసీ, ఆప్, ఎన్సీపీ, శివసేన, డీఎంకే, జేఎంఎం, ఎస్పీ, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, సీపీఐ, సీపీఎం, జేడీయూ, ఆర్జేడీ నేతలు పాల్గొన్నారు.

## సప్లిమెంటరీ పరీక్షల్లో సత్తా చాటిన ఎస్సీ గురుకులాలు

### 94.97 శాతానికి పెరిగిన పదవ తరగతి ఫలితాలు

### సత్ఫలితాలను ఇచ్చిన ప్రత్యేక శిక్షణలు

### మంత్రి మేరుగు నాగార్జున వెల్లడి




అమరావతి,జూన్23 : ఎస్ఎస్సీ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఎస్సీ గురుకులాలకు చెందిన విద్యార్థులు 75.17 శాతం ఫలితాలను సాధించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. ప్రస్తుతం ఈ ఫలితాలతో కలిపి పదవ తరగతిలో ఎస్సీ గురుకులాల విద్యార్థుల ఉత్తీర్ణత 94.97? శాతానికి పెరిగిందని వివరించారు.ఎస్ఎస్సీ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు వెలువడిన నేపథ్యంలో శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో నాగార్జున గురుకుల విద్యార్థుల పదో తరగతి ఫలితాల తీరును తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది 13,734 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా వారిలో 11033 మంది విద్యార్థులు గత ఏప్రిల్ లో ఉత్తీర్ణులైయ్యారని చెప్పారు. ఏప్రిల్ లో వెలువడిన ఫలితాల్లో గురకుల విద్యార్థులలో 80.33? శాతం మంది మాత్రమే పాస్ కావడం జరిగిందన్నారు. అయితే ఫెయిల్ అయిన విద్యార్థులలో పలువురు సింగిల్ స్జబెక్టుల్లో ఫెయిల్ అయినట్లు గుర్తించామని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేకంగా ట్యూటర్లను పెట్టి ఆయా స్జబెక్టుల్లో ఉత్తీర్ణులైయ్యేలా ప్రత్యేకంగా బాలురు, బాలికలకు శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించామని వివరించారు. గురుకుల అధికారులు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పటిష్టంగా పర్యవేక్షించారని తెలిపారు. దీని ఫలితంగానే శుక్రవారం ఫలితాలు వెలువడిన ఎస్ఎస్సీ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ గురుకులాల నుంచి 2674 మంది విద్యార్థులు ఎస్ఎస్సీ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాయగా వారిలో 2010 మంది ఉత్తీర్ణులై సగటున 75.17 శాతం ఉత్తీర్ణతను సాధించారని నాగార్జున వెల్లడించారు. ఈ ఫలితాలతో గురుకులాల నుంచి పదవ తరగతి పరీక్షలు రాసిన మొత్తం 13734 మంది విద్యార్థులలో 13043 మంది ఉత్తీర్ణులు కావడంతో పదో తరగతి ఉత్తీర్ణతా శాతం 80.33? నుంచి 94.97కు పెరిగిందని చెప్పారు. జిల్లా ల వారీగా చూస్తే 98.26 శాతం ఫలితాలతో ప్రకాశం జిల్లా ప్రథమ స్థానంలో ఉండగా, 97శాతం ఫలితాలతో శ్రీకాకుళం, కడప, అనం తపురం జిల్లాలు ద్వితీయ స్థానంలోనూ, 95? ఫలితాలతో తూర్పు గోదావరి జిల్లా తృతీయస్థానంలో ఉందని విపులీకరించారు. గురుకుల విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేసిన గురకుల విద్యాసంస్థల కార్యదర్శి ఆర్. పావనమూర్తి, ఏఎంఓ ఎన్.సంజీవరావు, ఇతర ఉపాధ్యాయులను మంత్రి నాగార్జున అభినందించారు.

## సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష

### ఇంటింటికీ వెళ్లి 11 రకాల ధృవపత్రాలను అందిస్తాం

### సమస్యలను జల్లెడ పట్టి గుర్తించి ..పరిష్కరిస్తాం

### మీడియాతో మంత్రి ఆదిమూలపు సురేశ్, బూడి

అమరావతి,జూన్23 : ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టామని, 11 రకాల ధృవపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందిస్తామని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మంత్రి తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ 99.5 శాతం సంక్షేమ ఫలాలు అందించారని, నూటికి నూరు శాతం లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందించాలన్నదే జగన్ ఉద్దేశమన్నారు. ప్రజలను జల్లెడ పట్టి వారి సమస్యలను గుర్తించి సిబ్బంది పరిష్కరిస్తారన్నారు. కార్యక్రమం పర్యవేక్షణకు 26 జిల్లాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించారన్నారు. 5 కోట్లకు పైగా ప్రజలకు 1.60 కోట్ల కుటుంబాలను కలసి సమస్యలను గుర్తిస్తారని, జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వందకు వంద శాతం విజయవంతం చేయాలని సీఎం ఆదేశించారన్నారు. వాలంటీర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి యాప్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సీఎం జగన్‌పై, ప్రభుత్వంపై పిచ్చిగా మాట్లాడుతున్నారని మంత్రి అదిమూలపు సురేష్ మండిపడ్డారు. 5.30 కోట్ల కుటుంబాలకు అభివృద్ధి సంక్షేమం అందిందా లేదా అని సీఎం చూస్తున్నారని, చివరి అవకాశం అని ఒకరు, ఒక అవకాశం అని మరొకరు వస్తున్నారని విమర్శించారు. జగన్‌కు ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని, కేంద్రానికి పవన్ ఇచ్చిన స్క్రిప్ట్ ప్రకారం వారు కూడా ఇలాగే మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వంలో అవినీతి జరిగిందని అంటున్న వారు దాన్ని నిరూపించాలని మంత్రి అదిమూలపు సురేష్ సవాల్ చేశారు. ఎస్సీలకు 25 స్కీంలు ఎత్తివేశారని పవన్ ఆరోపణలు చేశారని, దీనిపై త్వరలో వైట్ పేపర్‌ను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఎస్సీల కోసం ప్రభుత్వం ప్రతి పథకాన్ని ఎలా అమలు చేస్తుందో చెబుతామని, ఎస్సీలకు సబ్ ప్లాన్ సహా పలు పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని తాము అమలు చేస్తున్నామని, విజయవాడ నడి బొడ్డున అంబేద్కర్ భారీ విగ్రహాన్ని నిర్మిస్తున్నామని మంత్రి అదిమూలపు సురేష్ పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, పసిబిడ్డల నుంచి పండు ముదుసలి వరకు ఉపయోగపడే ఎన్నో పథకాలు సిఎం జగన్ తీసుకొచ్చారని అన్నాఉ. అడక్కముందే ప్రజల అవసరాలు తెలుసుకుని వాటిని తీరుస్తున్న జగనన్నకు జనం జేజేలు పలుకుతున్నారు. ఎన్నో పథకాలు రూపొందిస్తున్న మీకు ప్రజలంతా రుణపడి ఉంటారు. ఇంకా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నాయా అని మీరు మరో కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రజల సమస్యలు నేరుగా మీకు చెప్పుకునేలా జగనన్నకు చెబుదాం రూపొందించారు. అయినా పరిష్కారం కాని సమస్యలకు జవాబుదారీతనంతో మరో కొత్త కార్యక్రమాన్ని రూపొందించారు. ఇవన్నీ దేశానికి ఆదర్శంగా నిలిచాయి, ఇందులో నేను భాగస్వామ్యం అయినందుకు జన్మజన్మలా రుణపడి ఉంటానని మంత్రి సురేశ్ అన్నారు. మరోమంత్రి బూడి మాట్లాడుతూ ఇది ఒక మంచి కార్యక్రమం, మీ సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం వల్ల వారి ఆనందం వారి కళ్ళలో కనిపిస్తుందన్నారు. మేం గడప గడపకు వెళ్ళినప్పుడు మేం పథకాల గురించి చెబితే వారి సంతోషం మరిచిపోలేం, మీరు చెప్పిన జగనన్న సురక్ష గురించి టీవీలో చూసిన వారు మేం గడప గడపకు వెళ్ళినప్పుడు మా జగనన్న, మా పెద్ద కొడుకు, మా మనవడు ప్రారంభించబోతున్నా రంటూ చెప్పడం చాలా ఆనందంగా ఉందన్నారు. మీరు సీఎంగా ప్రమాణం చేసినప్పటి నుంచి పేదల కళ్ళలో ఆనందం కనిపిస్తుంది, మీ ప్రభుత్వంలో నేను మంత్రిగా పనిచేయడం గర్వంగా ఫీలవుతున్నా, సురక్షా కార్యక్రమం వల్ల లబ్దిపొందుతున్న వారందరి తరపునా మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వినయోగదారులకు నమ్మకంగా పనిచేయాలి

### వారి సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరించాలి

### రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలి

### విద్యుత్ ఉద్యోగులకు ప్రాంతీయ అధికారి సంతోష్ రావు హితవు

నెల్లూరు,జూన్23 : క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు తెలుసుకునేందుకు డివిజన్ స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష్‌రావు రాబోయే రోజుల్లో సబ్ డివిజన్ స్థాయిలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. మెరుగైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని, వినియోగదారునికి సంతృప్తికర సేవలు అందిస్తేనే సంస్థ మనుగడ సాధిస్తుందని తెలిపారు.విద్యుత్ భవన్ లోని స్కాడ కార్యాలయంలో నెల్లూరు రూరల్స్ డివిజన్ విద్యుత్ అధికారులతో కె.సంతోష రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర్ ఇండోర్ సబ్ స్టేషన్ ను తనిఖీ చేయడం జరిగింది.ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్ ను సకల సౌకర్యాలతో అత్యాధునిక పరిజ్ఞానం తో నిర్మించారని ఈ నిర్మాణం చాల చక్కగా నిర్మించిన కన్ స్టెక్షన్ విభాగం అధికారులను, సిబ్బందిని అభినందించారు. అనంతరం సబ్ స్టేషన్ ఆవరణలో చెట్ల మొక్కలను నాటడం జరిగింది. తరువాత గాంధీ బొమ్మ సెంటర్ లో నెల్లూరు జిల్లాలో ఇంతవరకు లేనటువంటి కంటైనర్ సబ్ స్టేషన్ కు స్థలం ను పరిశీలించడం జరిగింది. ఈ కంటైనర్ సబ్ స్టేషన్ ను అత్యాధునిక పరిజ్ఞానంతో చక్కగా అందంగా ఏర్పాటు చేయాలని కన్ స్టక్షన్ విభాగము వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈనెల 26 నుండి జూలై రెండు వరకు జాతీయ విద్యుత్ భద్రత వారంగా గృహ వినియోగదారులకు, వ్యవసాయదారులకు, రైతుకూలీలకు, వాణిజ్య సముదాయాలకు పరిశ్రమలకు విద్యుత్ జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం చేపడుతున్నాము అని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే వ్యవసాయ కనెక్షన్లు 30 రోజుల్లో అందజేయాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ డిస్కామ్ లో ఐటీ విభాగాన్ని బలోపేతం చేసావని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు తెలియచేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న కాలనీలకు విద్యుత్ మీటర్లను వెంటనే అమలు చేయాలని తెలిపారు. విద్యుత్ ఛార్జీలు సకాలంలో వసూలు చేయడం, ఫీజ్ ఆఫ్ కాల్స్ కు వచ్చిన ఫిర్యాదులను సకాలంలో స్పందించడం తదితర అంశాలపై దిశా నిర్దేశర చేశారు. రైతులతో దురుసుగా ప్రవర్తించారని నా నోటీసు కు వస్తే వారిపై తీవ్ర చర్యలు తీసుకుంటానని తెలిపారు. విధులు నిర్వహణలో అలసత్యం చూపే అధికారులు, సిబ్బందిపై చర్యలకు వెనకాడబోనని స్పష్టం చేశారు. విద్యుత్ పంపిణీ నష్టాలు ఎక్కువగా ఉన్న ఫీడర్లను గుర్తించి నష్టాలు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయం సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 1912 లేదా 1800 425 155333 నెంబర్ కు కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. పేరుకు పోయిన విద్యుత్ బకాయిలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వసూళ్లపై మరింత శ్రద్ధ పెట్టాలని తెలిపారు.

# విజయ్‌తో సీత రొమాన్స్ చేసేనా ?

విజయ్ దేవరకొండ పరశురామ్ లయికలో ఓ చిత్రం రూపుదిద్దుకొంటోంది. 'సీతారామం'లో సీతగా అలరించిన మృణాల్ ఠాకూర్‌ను ఈ చిత్రంలో కథానాయికగా ఎంపిక చేశారు. ఈ చిత్రంలో తొలుత పూజా హెగ్డేను కథానాయకగా అనుకున్నారు. కొన్ని కారణాల వల్ల ఆ స్థానంలో మృణాల్ వచ్చి చేరింది. అయితే విజయ్ దేవరకొండ యాటిట్యూడ్, స్టైల్ ఆఫ్ యాక్టింగ్‌కు అతని సరసన ఎంతవరకూ సూట్ అవుతుందో అన్న అనుమానం వ్యక్తం చేస్తున్నారు అభిమానులు. నటన పరంగా మృణాల్ మెప్పించినా, కెమిస్ట్రీ విషయంలో న్యాయం చేయగలదా అన్న సందేహంలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలతో పాటు హాట్ హాట్ అందాలతో మెప్పించడమూ మృణాల్‌కు తెలుసు. కానీ తెలుగు ప్రేక్షకులు ఆమెను 'సీతారామం'లో సీతగా, తమ పక్కింటి అమ్మాయిగానే భావిస్తున్నారు. విజయ్ దేవరకొండ చిత్రాల్లో రొమాన్స్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆ రేంజ్‌లో మృణాల్ మెప్పించ గలదా అన్నదే ప్రస్తుత ప్రశ్న. మరి దర్శకుడు మృణాల్ పాత్రను ఎలా తీర్చిదిద్దుతారో చూడాలి.యితే ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ డాక్యుమెంటరీ డైరెక్టర్‌గా కనిపించబోతోందని చిత్ర వర్గాల నుంచి సమాచారం అందింది. ఓ డాక్యుమెంటరీ కోసం అమెరికా నుంచి.. ఇండియా వస్తుంది హీరోయిన్. హీరోతో పరిచయం ఏర్పడుతుంది. అలా వీళ్లిద్దరి మధ్య లవ్ జర్నీ మొదలువుతుంది. హీరోది నిరుద్యోగి పాత్ర. ఆ ప్రయత్నాల్లో ఉంటూ అమెరికా వెళ్లాలని కలలు కంటుంటాడు. ఫ్యామిలీ ఎమోషన్స్‌కు ప్రాధాన్యం ఇచ్చే హీరోకి.. తన లవ్ స్టోరీకీ మధ్య ఉండే స్ట్రగుల్స్ ÷నైల్‌గా ఏమైంది అన్నదే సినిమా ఇతివృత్తం. ఈ చిత్రానికి 'కుటుంబరావు' అనే టైటిల్ పరిశీలిస్తున్నారు. శ్రీ వేంకటేశ్వరా క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు (ఆతి సజీటీబీ) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.





# 30న మరోమారు రీ రిలీజ్ కానున్న తొలిప్రేమ




టాలీవుడ్ ప్రేమకథల్లో టైమ్ లెస్ క్లాసిక్‌గా చెప్పుకునే సినిమా 'తొలిప్రేమ'. పాతిక వసంతాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా పవన్ కళ్యాణ్ కెరీర్‌లో ఓ మైలు రాయిగా నిలిచిపోయింది. అప్పటికే మూడు బ్యాక్ టు బ్యాక్ హిట్లో మంచి ఫామ్‌లో ఉన్న పవన్‌కు ఈ సినిమా తిరుగులేని స్టార్‌డమ్ తెచ్చిపెట్టింది. పేరుకు ప్రేమకథే అయినా.. బాక్సాఫీస్ దగ్గర మాత్రం మాస్ నంబర్స్ క్రియేట్ చేసింది. ఏ కరుణాకరన్ దర్శకత్వ ప్రతిభను మెచ్చుకోని వారుండరు. హీరోయిన్ ఇంట్రడక్షన్ సీన్, పవన్-కీర్తికు మధ్య వచ్చే సీన్స్, ప్రేక్షకులను ఎమోషనల్ చేసిన ÷-లకైమాక్స్, విజిల్స్ వేయించిన పాటలు, సిస్టర్ సెంటిమెంట్ ఇలా సినిమాలో ప్రతీది ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అప్పట్లోనే ఈ సినిమా తొమ్మిది కోట్ల షేర్‌ను సాధించి ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది. కాగా ఈ సినిమా వచ్చి పాతికేళ్లయిన సందర్భంగా మరోసారి ప్రేక్షకులకు ఈ ఆల్‌టైమ్ క్లాసిక్‌ను చేసేందుకు మేకర్స్ రీ-రిలీజ్‌ను సిద్ధం చేస్తున్నారు. జూన్ 30న ఈ సినిమా 4ఐ ప్రింట్‌తో రీ-రిలీజ్ కానుంది. కీర్తి రెడ్డి హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా నేషనల్ అవార్డును గెలుచుకుంది. కాగా ఈ సినిమా ముందుగా అక్కినేని సుమంత్ దగ్గరకు వెళ్లిందట. అయితే పలు కారణాల వల్ల సుమంత్ ఈ కథను వద్దనుకున్నాడని సమాచారం. దాంతో కరుణాకరన్ పవన్‌కు ఈ కథ వినిపించాడట.

పవన్‌కు కథ నచ్చడంతో ఒక్క సిట్టింగ్‌లోనే ఓకే అయిపోయిందట. ఈ సినిమాతో కరుణాకరన్ పేరు కూడా టాలీవుడ్‌లో మార్మోగిపోయింది.

# రామ్ సినిమా టైటిట్ స్కంధ ?




నెల రోజుల కిందట మాస్ తండర్ అంటూ రిలీజైన రామ్-బోయపాటి సినిమా గ్లింప్స్ ఓ రేంజ్‌లో అంచనాలు పెంచేసింది. రామ్‌పోతినేని నెవర్ బిఫోర్ అనే విధంగా ఊరమాస్ క్యారెక్టర్‌లో కనిపించ బోతున్నట్లు స్పష్టమయింది. ముందుగా ఆగస్టు 11న డేట్ లాక్ చేసుకున్న ఈ సినిమా అదే రోజున భోళా శంకర్ కూడ రావడంతో కాస్త ముందుకు జరిగింది. ఈ సినిమా వినాయక చవితి వీక్ సందర్భంగా సెప్టెంబర్ 11న విడుదల కానుంది. తాజాగా రామ్ పంచుకట్టుతో ఉన్న పోస్టర్‌ను రిలీజ్ చేస్తూ విడుదల తేదిని కన్ఫర్మ్ చేశారు. అనుకున్న తేదీ కంటే ముందే రావడంతో అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఇక ఈ సినిమా టైటిల్‌ను జూన్ 28న రివీల్ చేస్తున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమాకు స్కంధ అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు సమాచారం. దీనిపై క్లారిటీ రావాలంటే మరో వారం రోజులు వేచి చూడాల్సిందే. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో రామ్‌కు జోడీగా శ్రీలీల నటిస్తుంది. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.


# అది ఆస్పత్రి కాదు...దేవాలయం: శ్రీలీల



నందమూరి బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'భగవంత్ కేసరి' చిత్రంలో శ్రీలీల ఓ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్య బాలకృష్ణ సర్కిల్‌లో ఏ ఫంక్షన్ జరిగినా.. అందులో శ్రీలీల ప్రత్యక్షం అవుతోంది. తాజాగా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ 23వ వార్షికోత్సవం లోనూ శ్రీలీల మెరిసింది. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఈరోజు హాస్పి టల్ ఒక దేవాలయం కన్నా గొప్పదిలా మారింది అంటే కారణం బాలయ్య' అంటూ.. ఈ హాస్పిటల్‌కి సంబంధించిన ఓ సంఘటనను ఈ వేడుకలో శ్రీలీల షేర్ చేసుకుంది.బాలకృష్ణగారికి కూడా ఈ విషయం తెలియదు. మా సెట్లో ఒక ఇన్సిడెంట్ జరిగింది. ఒక సీన్ షూట్ చేసేటప్పుడు.. నా కేర్ టేకర్ రోల్ ప్లే చేస్తున్న ఓ పెద్దావిడ.. సడెన్‌గా పక్కకి వెళ్లి కన్నీళ్లు పెట్టుకుంది. ఏమైందమ్మా.. ఎందుకు ఏడుస్తున్నావ్? అని అడిగితే.. బాధతో కాదు.. ఈ కన్నీళ్లు సంతోషంతో వస్తున్నాయని అంది. ఏంటి విషయం అని అడిగాను. అప్పుడామె.. తను క్యాన్సర్‌తో బాధపడుతున్న ప్పుడు ఎవరూ తనకు హెల్ప్ చేయలేదని చెప్పింది. ట్రీట్‌మెంట్‌కి చాలా డబ్బులు కావాలి. ఫ్యామిలీ మెంబర్స్ కూడా ఎవరూ హెల్ప్ చేయలేదు. అప్పుడు నేను బసవతారకం హాస్పిటల్‌కి వచ్చాను. నా ఫ్యామిలీ మెంబర్స్ కూడా నాకు హెల్ప్ చేయని పరిస్థితుల్లో.. హాస్పిటల్ వాళ్లే నాకు ఫ్యామిలీలా నిలబడ్డారు. ఈ రోజు నేను కోలుకుని.. మళ్లీ ఆర్టిస్ట్‌గా కొనసాగుతున్నానంటే.. అందుకు కారణం ఆ హాస్పిటలే అని చెప్పారు. చాలా ఇన్‌స్పైరింగ్‌గా అనిపించింది..' అని శ్రీలీల చెప్పుకొచ్చింది.

# ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన ఉపాసన

## అభిమానులకు థాంక్స్ చెప్పిన చరణ్



గోబల్ స్టార్ రామ్‌చరణ్ భార్య ఉపాసన మంగళవారం తెల్లవారుజామున పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. దాంతో అటు కొణిదెల ఫ్యామిలీ, ఇటు కామినేని ఫ్యామిలీ సంబురాల్లో మునిగిపోయారు. మెగా ప్రిన్సెస్ వచ్చిందంటూ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయింది. ఇక ఆ రోజు హాస్పిటల్ వద్ద మెగా అభిమానులు చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఆస్పత్రి చుట్టుపక్కల పెద్ద ఎత్తున ప్లెక్సీలు ఏర్పాటు చేసి మెగా ఫ్యామిలీపై ఉన్న అభిమానాన్ని చాటి చెప్పారు. పలువురు సెలబ్రెటీలు సోషల్ మీడియా వేదికగా రామచరణ్, ఉపాసనలకు అభినందనలు వెల్లువెత్తాయి. కాగా శుక్రవారం ఉపాసన డిశ్చార్జ్ అయింది. ఈ నేపథ్యంలో మెగా కపుల్ మీడియాతో మాట్లాడారు. వారికి శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఆడబిడ్డ పుట్టినందుకు ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. పెళ్లయిన పదకొండేళ్ల తర్వాత ఈ జంట తల్లిదండ్రులయ్యారు.

# యాషెస్ రెండో టెస్టుకు సిద్ధం అవుతున్న ఇంగ్లండ్

## కొత్తగా యువ ఆల్‌రౌండర్ రెహన్‌కు జట్టులో చోటు

లార్డ్స్,జూన్23 : యాషెస్ సిరీస్‌లో బాజ్‌బాల్ ఆటతో ఆస్ట్రేలియాను బోల్తా కొట్టించాలనుకున్న ఇంగ్లండ్ బొక్కాబోర్లాపడింది. తొలి టెస్టులో అనూహ్యంగా ఓటమి పాలైంది. ఆ పరాభవానికి ప్రతీకారం తీర్చుకునేందుకు బెన్ స్టోక్స్ సేన సిద్ధమవుతోంది. లార్డ్స్ వేదికగా జూన్ 28న మొదలయ్యే రెండో టెస్టులో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. అందుకని ఆతిథ్య జట్టు ఆసీస్‌పై కొత్త అస్త్రాన్ని ప్రయోగించనుంది. గాయపడిన మోయిన్ అలీకి బ్యాకప్‌గా 18 ఏళ్ల లెగ్ స్పిన్నర్ రెహన్ అహ్మద్‌ను తీసుకుంది. మొదట లియామ్ డాసన్ ను తీసుకోవాలని అనుకున్నారు. చివరకు ఆల్‌రౌండర్ అయిన రెహన్ వైపే కోచ్ బ్రెండన్ మెక్ కల్లం, కెప్టెన్ స్టోక్స్ మొగ్గు చూపారు. ఈ యంగ్‌స్టర్ ఆరంగేట్రం మ్యాచ్‌లోనే పాకిస్థాన్‌పై 7 వికెట్లు తీశాడు. అంతేకాదు నిరుడు జరిగిన అండర్ -19 వరల్డ్ కప్‌లోనూ సత్తా చాటాడు. ÷ూషెస్ సిరీస్ కోసమని మోయిన్ అలీ టెస్టుల్లోకి రీ-ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. తొలి టెస్టులో ఈ ఆల్‌రౌండర్ కుడి చేతికి గాయమైంది. దాంతో, అతను బౌలింగ్ చేసేందుకు ఇబ్బంది పడ్డాడు. ఒకవేళ రెండో టెస్టు ప్రారంభానికల్లా అతను కోలుకోకుంటే అతడి ప్లేస్‌లో రెహన్‌ను ఆడించే అవకాశం ఉంది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన తొలి టెస్టులో ఆసీస్ సంచలన విజయం సాధించింది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్(44 నాటౌట్), నాథన్ లియాన్(16 నాటౌట్) అసమాన పోరాటం చేశారు. వీళ్లు 9వ వికెట్‌కు 55 రన్స్ జోడించారు. దాంతో, ఐదు టెస్టుల సిరీస్‌లో ఆసీస్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది.

# విండీస్ టూర్‌కు టీమిండియా జట్టు ప్రకటన

## జట్టులో ఎంపికయిన సంజూ శాసంసన్

## టెస్ట్ ప్లేయర్ చటేశ్వర్ పుజారాపై వేటు

ముంబై,జూన్23 : జూలై 12 నుంచి ప్రారంభం కానున్న టీమిండియా వెస్టిండీస్ టూర్‌కు సెలెక్టర్లు టెస్ట్, వన్డే జట్లను ప్రకటించారు. ఈ పర్యటనలో భారత జట్టు టెస్ట్ సిరీస్, వన్డే సిరీస్, టీ20 సిరీస్‌లను ఆడనుంది. మొత్తం 16 మందితో కూడిన టెస్ట్ జట్టును సెలెక్టర్లు ప్రకటించారు.ప్రస్తుతానికి సెలెక్టర్లు టెస్ట్, వన్డే సిరీస్‌లకు మాత్రమే జట్లను ప్రకటించారు. టీ20 సిరీస్‌కు ఇంకా ప్రకటించలేదు. అయితే ముందుగా వచ్చిన వార్తల ప్రకారం కెప్టెన్ రోహిత్ శర్మకు సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీకి ఈ పర్యటన నుంచి విశ్రాంతి ఇవ్వలేదు. అదే సమయంలో హిట్‌మ్యాన్‌ను టెస్ట్ కెప్టెన్సీ నుంచి తప్పించబోతున్నారని వచ్చిన వార్తలు కూడా నిజం కాలేదు. సెలెక్టర్లు మరోసారి రోహిత్‌కే కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించారు. కానీ కొంతకాలంగా తీవ్రంగా నిరాశపరుస్తున్న టెస్ట్ ప్లేయర్ చటేశ్వర్ పుజారాపై వేటు పడగా.. అంతా ఊహించనట్టుగానే రుతురాజ్ గైక్వాడ్, యశస్వి జైస్వాల్‌కు టెస్ట్ టీంలో చోటు దక్కింది. గైక్వాడ్ వన్డే జట్టులో సైతం చోటు దక్కించుకున్నాడు. డబ్ల్యూటీసీ ఫైనల్‌తోపాటు కొంతకాలంగా నిలకడగా రాణించలేకపోతున్న సీనియర్ పేసర్ ఉమేష్ యాదవ్‌పై కూడా సెలెక్టర్లు వేటు వేశారు. అతని స్థానంలో యువ పేసర్ ముఖేష్ కుమార్‌కు టెస్ట్, వన్డే రెండు జట్లలో చోటు కల్పించారు. సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి విశ్రాంతి ఇవ్వడంతో నవదీప్ సైనీకి టెస్ట్ జట్టులో చోటు దక్కింది. ఇక తెలుగు ఆటగాడు, వికెట్ కీపర్ కేఎస్ భరత్ టెస్ట్ జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. కాగా రోహిత్ శర్మ తర్వాత టీమిండియా టెస్ట్ కెప్టెన్ అంటూ ఇటీవల వార్తలు వచ్చిన అజింక్యా రహానేను సెలెక్టర్లు వైస్ కెప్టెన్‌గా నియమించారు. ఇక వన్డే జట్టు విషయాన్నికొస్తే ఐపీఎల్‌లో నిలకడగా రాణిస్తున్న వికెట్ కీపర్ సంజూ శాంసన్ మళ్లీ టీమిండియాలో రీఎంట్రీ ఇచ్చాడు. సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, ఉమ్రాన్ మాలిక్ తమ స్థానాలను నిలుపుకోగా.. హార్దిక్ పాండ్యా వన్డేల్లో వైస్ కెప్టెన్ కొనసాగనున్నాడు. మొత్తం 17 మందితో కూడిన వన్డే జట్టును సెలెక్టర్లు ప్రకటించారు. కాగా గాయాల నుంచి ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో జస్ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ ఈ పర్యటనకు దూరంగా ఉన్నారు. ఇక భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జూలై 12 నుంచి 25 మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్.. 27 నుంచి ఆగస్టు 1 మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది.



# టీమిండియా చీఫ్ సెలక్టర్‌గా సెహ్వాగ్



వార్తలను తోసిపుచ్చిన నాటి ఓపెనర్ వీరూ

న్యూఢిల్లీ,జూన్23(ఆర్ఎన్ఎ): టీమిండియా చీఫ్ సెలెక్టర్ పదవి కోసం బీసీసీఐ తనను సంప్రదించినట్టుగా వస్తున్న వార్తలను టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఖండించాడు. జాతీయ మీడియా అడిగిన ప్రశ్నకు బదులుగా సెహ్వాగ్ ఈ అంశంపై స్పందించాడు. కాగా కొంతకాలం క్రితం ఓ ఛానెల్ నిర్వహించిన రహస్య స్టింగ్ ఆపరేషన్‌లో భారత్ క్రికెట్ జట్టుకు సంబంధించిన రహస్య సమాచారాన్ని నాటి చీఫ్ సెలెక్టర్ చేతన్ శర్మ బయట పెట్టాడు. దీంతో జాతీయ చీఫ్ సెలెక్టర్ పదవికి చేతన్ శర్మ రాజీనామా చేయాల్సి వచ్చింది. చేతన్ శర్మ నిష్క్రమణ తర్వాత తాత్కాలిక చీఫ్ సెలెక్టర్‌గా శివ సుందర్ దాస్‌ను బీసీసీఐ నియమించింది. శివసుందర్ దాస్ సెలక్షన్ టీంలో సౌత్ జోన్ నుంచి ఎస్ శరత్, సెంట్రల్ జోన్ నుంచి సుబ్రొతో బెనర్జీ, వెస్ట్ జోన్ నుంచి సలీల్ అంకోలా సెలెక్టర్లుగా ఉన్నారు.అయితే త్వరలోనే కొత్త చీఫ్ సెలెక్టర్‌తో కూడిన పూర్తి స్థాయి సెలక్షన్ కమిటీని బీసీసీఐ ఎంపిక చేయనుంది. ఇందులో భాగంగా నార్త్ జోన్ సెలెక్టర్ పదవి కోసం గురువారం నుంచి బీసీసీఐ దరఖాస్తులను ఆహ్వానించింది. నార్త్ జోన్‌కు ఎంపికైన వ్యక్తే చీఫ్ సెలెక్టర్ అయ్యే అవకాశాలున్నాయి. కాగా జాతీయ చీఫ్ సెలెక్టర్‌కు ఉండాల్సిన అర్హతల్లో ఎలాంటి మార్పులు లేవు. గతంలో ఉన్న నిబంధనలే ఈ సారి కూడా ఉన్నాయి. సదరు అభ్యర్థి కనీసం 7 టెస్టులు లేదా 10 వన్డే మ్యాచ్‌లు లేదా 30 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి ఉండాలి. వీటితోపాటు అన్ని రకాల క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి కనీసం 5 సంవ్సరాలు అయి ఉండాలి. ఈ క్రమంలోనే వీరేంద్ర సెహ్వాగ్‌తోపాటు మాజీ క్రికెటర్లు గౌతం గంభీర్ , యువరాజ్ సింగ్ పేర్లు కూడా టీమిండియా చీఫ్ సెలెక్టర్ పదవి రేసులో వినిపించాయి. కానీ వారు రిటైర్మెంట్ ప్రకటించి ఇంకా 5 సంవత్సరాలు పూర్తి కాలేదు. ఈ క్రమంలోనే గంభీర్, యువరాజ్‌కు అర్హత లేదు. దీంతో సెహ్వాగ్ పేరు బలంగా వినిపించింది. ఈ విషయమై బీసీసీఐ వీరును సంప్రదించినట్టుగా కూడా వార్తలొచ్చాయి. పైగా సెహ్వాగ్ నార్త్ జోన్‌కు చెందిన వ్యక్తే కావడం దీనికి మరింత బలం చేకూర్చింది. అయితే తాజాగా ఈ వార్తలపై వీరూ మౌనం వీడాడు. ఈ విషయమై బీసీసీఐ తనతో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని స్పష్టం చేశాడు. కాగా టీమిండియా చీఫ్ సెలెక్టర్‌గా ఉండే వ్యక్తికి కోటి రూపాయల జీతం అందుతుంది. కానీ ప్రస్తుతం సెహ్వాగ్ ఏడాదికి ఇంతకు మించే సంపాదిస్తున్నాడు. కామెంట్రీ, ప్రకటనలు వంటి వివిధ మార్గాల్లో సెహ్వాగ్‌కు ఏడాదికి రూ.3 -4 కోట్లు అందుతాయని సమాచారం. ఈ ప్రకారం చూసుకుంటే చీఫ్ సెలెక్టర్ పదవిని సెహ్వాగ్ స్వీకరించే అవకాశాలు ఉండకపోవచ్చనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

# సూర్యను లోయర్ డౌన్‌లో ఆడించాలి

## సంజయ్ మంజ్రేకర్ అభిప్రాయం

ముంబై,జూన్23 :భారత స్టార్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ అనగానే విధ్వంసక ఇన్నింగ్స్‌లే గుర్తుకొస్తాయి. టీ ట్వంటీల్లో ప్రకంపనలు సృష్టించిన అతను 16వ సీజన్ ఐపీఎల్‌లోనూ ఇరగదీశాడు. స్కూప్ షాట్లతో అలవోకగా సిక్సర్లు బాదే సూర్య వన్డే వరల్డ్ కప్‌లో కీలకం కానున్నాడు. అయితే.. అతడిని ఏ స్థానంలో ఆడిస్తారు? అనేది తెలియదు. అయితే.. సూర్యను లోయర్ ఆర్డర్‌లో ఆడించాలని కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ అభిప్రాయపడ్డాడు. సూర్యలాంటి విధ్వంసక ఆటగాడు లోయర్ ఆర్డర్‌లో ఆడాలి. కానీ, వన్డేల్లో సూర్య ఎందుకు పరుగులు సాధించడం లేదో నాకు అర్థం కావడం లేదు. అతడికి మరిన్ని అవకాశాలు ఇవ్వాలి. అప్పుడే అతను లయ అందుకుంటాడు' అని మంజ్రేకర్ తెలిపాడు. ఈ ఏడాది వన్డే వరల్డ్ కప్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. అక్టోబర్ 5న పోటీలు మొదలవ్వనున్నాయి. టీ20 ఫార్మాట్ అంటే చాలు సూర్య రెచ్చిపోయి ఆడతాడు. బౌలర్ ఎవరైనా సరే బంతిని స్టాండ్స్‌లోకి పంపుతాడు. అలాంటిది అతను ఎందుకనో వన్డేల్లో మాత్రం బ్యాట్ ఝులిపించలేకపోతున్నాడు. స్వదేశంలో ఆస్ట్రేలియాపై వన్డే సిరీస్‌లో హ్యాట్రిక్ డక్స్ తో చెత్త రికార్డు మూటగట్టుగున్నాడు. దాంతో, అతను ఫామ్ కోల్పోయాడని అనుకున్నారంతా. కానీ, ఆ తర్వాత మొదలైన ఐపీఎల్ 16వ సీజన్‌లో సూర్య చితక్కొట్టాడు. ముంబై ఇండియన్స్ తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అంతేకాదు ఈ సీజన్‌లో అతను తొలి ఐపీఎల్ సెంచరీ నమోదు చేశాడు. సూపర్ ఫామ్‌లో ఉన్న అతడు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ కు స్టాండ్ బై ప్లేయర్‌గా ఎంపికయ్యాడు. త్వరలో జరగబోయే విండీస్ టూర్‌కు వెళ్లనుంది. రెండు టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20లు ఆడనుంది. వన్డేలు, టీ20ల్లో దంచి కొట్టాలని ఈ విధ్వంసక ఆటగాడు ఉవ్విళ్లూరుతున్నాడు.



# ఆసియా అథ్లెటిక్స్‌కు జ్యోతికశ్రీ ఎంపిక

న్యూఢిల్లీ,జూన్23 : సంచలనాల మీద సంచలనాలు సృష్టిస్తున్న యర్రాజి జ్యోతితోపాటు దండి జ్యోతికశ్రీ ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌కు ఎంపికైంది. మొత్తం 54 మంది సభ్యుల బృందాన్ని భారత అ÷-లథెటిక్స్ సమాఖ్య గ ప్రకటించింది. వీరిలో 26 మంది మహిళలు. వచ్చే నెల 12 నుంచి 16 వరకు బ్యాంకాక్‌లో చాంపియన్‌షిప్స్ జరగ నున్నాయి. స్టార్ లాంగ్ జంపర్ మురళీ శ్రీశంకర్, షాట్ పుటర్ తజీందర్ పాల్ సింగ్ తూర్, డెక్లాథ్లాన్ చాంప్ తేజస్విని శంకర్‌కు కూడా ఈ బృందంలో చోటు దక్కింది. ఆంధ్రప్రదేశ్ కు చెందిన జ్యోతి (100/200 మీ. హర్డిల్స్)లో, జ్యోతిక శ్రీ (4ఔ400 రిలే, 4ఔ400 మిక్స్‌డ్ రిలే)లో బరిలోకి దిగనున్నారు. అన్నూరాణి , లిల్లీ దాస్ (1500 మీ.), స్వప్నా బర్మన్ కూడా ఎంపికయ్యారు. విదేశాల్లో శిక్షణలో ఉన్న కారణంగా ఒలిం పిక్ చాంపియన్ నీరజ్ చోప్రాను ఎంపిక చేయలేదు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092,PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com